జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 08 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 334 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:43 AM , సూర్యాస్తమయం : 06:24 PM. దిన ఆనందాది యోగము : లంబన యోగము , ఫలితము: తలచిన పనులలో సమస్యలు వస్తాయి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు**

రాయపూర్,ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి): మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై

మిగతా1 2లో..

## ఈఎన్‌సిగా రమేశ్ బాబు నియామకం

హైదరాబాద్,ఫిబ్రవరి7 : ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల శాఖ ఈఎన్సీని నియమించింది. గత నెలలో పదవీ విరమణ పొందిన అంజద్ హుస్సేన్ స్థానంలో ఓలేటి వెంకట రమేశ్ బాబును నియమించింది. ఈ మేరకు నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి

మిగతా 2లో..








# మలేసియాలో త్వరలో కాన్సులేట్ ఏర్పాటు

### కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన

### ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

కౌలాలంపూర్,ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి): మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం మిగతా 12లో..

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

- మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే
- అభివృద్ధి చేస్తున్నాం.. ఇంకా చేసి చూపిస్తాం
- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
- బీజేపీ , బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు





హైదరాబాద్,ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి): తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణ పూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల మిగతా 2లో..

# గోదావరి జలాలపై పేచీ లేదు

### ఎన్నికల ప్రచారంలో సీఎం ఫడ్నవీస్



మంచిర్యాల,ఫిబ్రవరి7: గోదావరి జలాల విషయంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఎలాంటి గొడవలు లేవని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాగజ్‌నగర్ లో జరిగిన సభలో పాల్గొన్న ఫడ్నవీస్.. గోదావరి జలాలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా.. మేం నీళ్లు ఇవ్వడం వల్లే తెలంగాణ సస్యశ్యామలంగా ఉంది. మాకు నష్టం జరిగినా నీళ్లు ఇస్తున్నామన్నారు. అందరూ బాగుండాలనే సంకల్పంతో బీజేపీ ముందుకు సాగుతోంది. మున్సిపల్,

మిగతా 12లో..

## సైబర్ నేరాలపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

### 9 కేసుల ఛేదన.. 12 మంది నిందితుల అరెస్టు

హైదరాబాద్,ఫిబ్రవరి7(ప్రజాజ్యోతి): సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5 వరకు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తులో భాగంగా మొత్తం 9 సైబర్ క్రైమ్ కేసులను విజయవంతంగా ఛేదించి, దేశంలోని పలు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు.

మిగతా 12లో..

## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

- కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటే అడ్డుకున్నదెవరు?
- రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి7 : మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని

మిగతా 12లో..

# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

- దట్టంగా అలుముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి
- మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు
- మొదటి అంతస్తులో చెలరేగిన మంటలు
- మంటల్లో కీలక పత్రాలు, కంప్యూటర్లు అగ్నికి ఆహుతి
- సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగా ఉండే ఈ అప్రాంతంలో పక్కనే నీలోఫర్ అస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా పొగలు

మిగతా 2లో..

## ప్రమాదంపై అనుమానాలున్నాయి

### ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారన్న కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్‌లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. మిగతా 12లో..

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

### జగిత్యాల ప్రచారంలో ఉత్తమ్ ధీమా

జగిత్యాల,ఫిబ్రవరి7: త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో క్లీన్ స్వీప్ చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల

మిగతా 12లో..

## సిద్దిపేటలో సంచరిస్తున్న పెద్దపులి

సిద్దిపేట,ఫిబ్రవరి7: సిద్దిపేట జిల్లాలోని దూల్మిట్ట మండలం కూటిగల్, బైరన్‌పల్లి శివారులో పులి సంచారం తీవ్ర కలకలం రేపింది. మద్దూర్ మండలం లద్నూర్, అమ్మాపూర్ గ్రామాల్లో పులి.. లేగ దూడలపై దాడిచేసి చంపడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.

మిగతా 12లో..

## పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు?

- ప్రజలంతా ఆయనను నిలదీయాల్సిందే
- గతంలో తిట్టిన కాంగ్రెస్ పంచన చేరిన పోచారం
- అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్
- బాన్సువాడ కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ విమర్శలు



కామారెడ్డి,ఫిబ్రవరి7: కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మిగతా 2లో..

# సంపాదకీయం

## విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైఫల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్థానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీఏ ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా, జిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కా÷-డర్గ÷క్స్ వైర్లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

## ఈఎన్‌సిగా రమేశ్ బాబు నియామకం

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ బొజ్జా శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఇరిగేషన్ శాఖ ఈఎన్సీ నియమాకంపై ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వెంకట రమేశ్‌బాబుకు ఈఎన్‌సీగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆయన సూర్యాపేట, ఖమ్మం జిల్లాల చీఫ్ ఇంజినీర్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఇరిగేషన్‌లో ఈఎన్సీ(జనరల్) స్థానం అత్యంత కీలకం. గతంలో ఈ శాఖను 19 టెరిటోరియల్స్‌గా విభజించగా మైనర్, మీడియం, మేజర్ ప్రాజెక్టులన్నీ ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి ఆయా చీఫ్ ఇంజినీర్లకే బాధ్యతలను అప్పగించింది. అన్ని విభాగాలపై పూర్తిస్థాయి నిర్ణయాధికారాన్ని ఈఎన్సీకే కట్టబెట్టింది. ఇరిగేషన్ శాఖ, డ్యామ్ సేఫ్టీకి సంబంధించి రాష్ట్రస్థాయి కమిటీల్లోనూ ఈఎన్సీకే పూర్తి అధికారాలున్నాయి. ఇప్పటివరకు ఈఎన్సీగా పనిచేసిన అంజద్ హుస్సేన్ జనవరి 31న విరమణ పొందారు. సాధారణంగా కీలకమైన స్థానం ఖాళీ అవుతుంటే ముందుగానే తాత్కాలికంగానైనా ఇన్‌చార్జిని నియమించడం పరిపాటి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారం రోజులైనా భర్తీ చేయకపోవడం ఇటీవల చర్చనీయాంశంగా మారింది. అయితే ఈఎన్సీ జనరల్ స్థానం భర్తీ కాకపోవడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ మధ్య పేచీనే కారణమనే చర్చ జోరుగా వినిపిస్తున్నది.

## ఔటర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు మృతి..మరికొందరికి గాయాలు

సంగారెడ్డి,ఫిబ్రవరి7 : ఔటర్ రింగ్రోడ్డుపై జరిగిన ఘోర ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధి పోచారం ఔటర్ రింగ్ రోడ్డుపై ఈ రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మౌనిక(36), నవీన్ (30) అక్కడికక్కడే మృతిచెందగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో హరిప్రసాద్, హర్ష, అమృత, సుశ్రుతకు తీవ్రంగా గాయాలయ్యాయి. వీరంతా బౌరంపేట సింహపురి కాలనీవాసులుగా గుర్తించారు. వాహనదారులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు పోలీసులు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను పటాన్ చెరులోని ఓ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

మొదటిపేజీ తరువాయి..

జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కుడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితలను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనేలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

# పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు?

మొదటిపేజీ తరువాయి..

మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ .. పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని నమ్మి గెలిపిస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన తనయులు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక ఆంబోతు, రెండు దున్నపోతు లంటూ విమర్శించలేదా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వెళ్లి రేవంత్ రెడ్డి పక్కకు చేరాడని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి తిట్టిన తిట్లను ఫోన్‌లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె అని మండిపడ్డారు. కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లారో పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఓటేసి గెలిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని గల్లా పట్టి అడగాలని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ సిగ్గు తీసిండని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు.

# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. కాగా.. ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం.నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ విభాగము
జిల్లా కలెక్టర్ భూసేకరణ విభాగము
ఆదిలాబాద్

(ఫారం-VI )
(ప్రాథమిక నోటిఫికేషన్

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనతో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రాష్ట్ర రూల్ 19(1) అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నెం. జి1/2521/2017 తేది: 31-01-2026
ఆర్డీఓ ఫైల్ నెం. బి/33/2017 తేది: 29-01-2026

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టరు ఆదిలాబాద్ గారి ఆదేశానుసారం ఆదిలాబాద్ జిల్లా/భోరజ్ మండలములోని 1. అకోలి, 2. ఖేదర్‌పూర్ గ్రామములోని మొత్తము విస్తీర్ణము ఎ. 21.18 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం ఇంటర్ స్టేట్ లోయర్ పెన్ గంగా ప్రాజెక్టు డిఎల్-16 కాలువ నిర్మాణము నిమిత్తం సదు భూ సేకరణ ప్రకటన జారీ చేయనైనది. ఇట్టి ప్రాజెక్ట్ ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 58 ఐ అండ్ సి ఎ డి (ఎల్.ఏ ఆర్ & ఆర్ ఏ/2) ఇట్టి ప్రాజెక్ట్ ప్రభుత్వం ఉత్తర్వుల శాఖ తేదీ 25.07.2017 ననుసరించి భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 చాప్టర్-2 మరియు 3 పరిధి నుండి మినహాయింపు ఇవ్వబడినది.

కావున పైన తెలిపిన ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలములోని భోరజ్ గ్రామములోని మొత్తం విస్తీర్ణము ఎ. 21.18 గుంటలు నిర్దిష్ట కొలతలు, దిగువ వివరాలతో యున్న భూములు, భూ సేకరణ చేయుటకు ప్రతిపాదించనైనది.

షెడ్యూల్

గ్రామము: అకోలి & ఖేదర్‌పూర్ గ్రామములు మండలము:: భోరజ్ జిల్లా ఆదిలాబాద్

| క్ర. సం. | సర్వే నెం. | బీట్ నెం | సర్వే నెం | పట్టా/మెట్ట/ తరి | ఎంజాయ్మెంట్ విస్తీర్ణం | పట్టేదార్ పేరు | కాస్తుదారు /హక్కు దారు | చెట్లు/ బోర్‌వెల్/ ఇతర ములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1. అకోలి-గ్రామము-భోరజ్ మండలము (14 ఎల్ మైన్ డిస్ట్రిబ్యూటరి - 10ఎల్-మైనర్ కెనాల్) | | | | | | | | |
| 1 | 17/2 | 17/ఉ | 0.08 | పట్టామెట్ట | 0.08 | వి కేశవ తండ్రి ముత్తన్న | స్వంతం | లేవు |
| 2 | 23/2 | 23/అ | 0.22 | పట్టామెట్ట | 0.22 | పి. రమేష్ తండ్రి చంపత్ | స్వంతం | లేవు |
| 3 | 24/2 | 24/అ | 0.36 | పట్టామెట్ట | 0.36 | కే. రమేష్ తండ్రి భూమన్న | స్వంతం | లేవు |
| 4 | 25/2 | 25/అ3 | 0.29 | పట్టామెట్ట | 0.11 | జె. సోమన్న తండ్రి కిష్టన్న | స్వంతం | లేవు |
| 5 | | 25/అ4 | | పట్టామెట్ట | 0.18 | జె పురుషోత్తమ్ తండ్రి లింగన్న | స్వంతం | లేవు |
| 6 | 26/2 | 26/అ2 | 0.11 | పట్టామెట్ట | 0.11 | జె. విట్టల్ తండ్రి లింగన్న | స్వంతం | లేవు |
| 7 | 27/2 | 27/అ1 | 0.02 | పట్టామెట్ట | 0.02 | ఎం. రాజు తండ్రి పాపన్న | స్వంతం | లేవు |
| 8 | 37/2 | 37/ఈ | 0.29 | పట్టామెట్ట | 0.29 | పి. అనిత తండ్రి కేశవ | స్వంతం | లేవు |
| 9 | 39/2 | 39/ఈ | 1.04 | పట్టామెట్ట | 1.04 | బి. గణపతి తండ్రి గంగారెడ్డి | స్వంతం | లేవు |
| | మొత్తం | | | | 4.21 | | | |
| 2. అకోలి-గ్రామము-భోరజ్ మండలము (14 ఎల్ మైన్ డిస్ట్రిబ్యూటరి - సబ్ మైనర్ 10 ఎల్ మైనర్ కెనాల్) | | | | | | | | |
| 10 | 1/2 | 1/ఉ | 0.02 | పట్టామెట్ట | 0.02 | పి. అనసూయ భర్త పి. రమేష్ | స్వంతం | లేదు |
| 11 | 43/2 | 43/ఊ | 0.14 | పట్టామెట్ట | 0.14 | వి. సుశీల భర్త గంగారెడ్డి | స్వంతం | లేదు |
| 12 | 43/2 | 43/ఊ | 0.10 | పట్టామెట్ట | 0.10 | వి. సుశీల భర్త గంగారెడ్డి | స్వంతం | లేదు |
| 13 | 45/ 1/2 | 45/ఉ2 | 0.16 | పట్టామెట్ట | 0.16 | ఆర్ .నారాయణ తండ్రి విట్టల్ | స్వంతం | లేదు |
| 14 | | 45/ఈ | 0.09 | పట్టామెట్ట | 0.09 | వి. లింగారెడ్డి తండ్రి బాపు (కోర్టు కేసు పెండింగ్) | విట్టల్ తండ్రి లింగారెడ్డి | లేదు |
| 15 | 46/2 | 46/ఇ1 | 0.37 | పట్టామెట్ట | 0.37 | టి. సునీల్ రావ్ తండ్రి రామారావ్ | స్వంతం | లేదు |
| | మొత్తం | | | | 2.08 | | | |
| 3. ఖేదర్‌పూర్ గ్రామము భోరజ్ మండల్ (14-ఎల్ మైన్ డిస్ట్రిబ్యూటరి -10ఎల్-మైనర్ కెనాల్) | | | | | | | | |
| 16 | 11/2 | 11/ఇ2/2 | 0.20 | పట్టామెట్ట | 0.20 | బి. అనిల్ తండ్రి అంభాదాస్ | స్వంతం | లేదు |
| 17 | 11/3 | 11/ఈ2 | 0.16 | పట్టామెట్ట | 0.16 | విద్య ప్రింక భర్త జ్ఞానేశ్వర్ | స్వంతం | లేదు |
| 18 | 12/2 | 12/ఆ | 0.36 | పట్టామెట్ట | 0.36 | బి. వసంత్‌రావ్ తండ్రి శంకర్ రావ్ | స్వంతం | 16. ఫెన్సింగ్ పోల్స్ & అండర్ గ్రౌండ్ పైప్ లైన్ |
| 19 | 29/ 1/2 | 29/అ | 1.37 | పట్టామెట్ట | 0.17 | బి. గణేష్ తండ్రి అంభాదాస్ | స్వంతం | లేదు |
| 20 | | 29/ఈ | | పట్టామెట్ట | 0.18 | బి. లతా బాయి భర్త సుదర్శన్ (కోర్ట్ కేసు పెండింగ్) | స్వంతం | లేదు |
| 21 | | 29/ఉ1 | | పట్టామెట్ట | 0.09 | బి. బాపురావ్ తండ్రి గంగారామ్ | స్వంతం | లేదు |
| 22 | | 29/ఉ1/1 | | పట్టామెట్ట | 0.16 | బోయర్ రామ్ కళ భర్త బి మాణిక్ రావ్ | స్వంతం | లేదు |
| 23 | | 29/ఊ | | పట్టామెట్ట | 0.09 | బి.గోపాల్ రావ్ తండ్రి జగన్‌నాథ్ | స్వంతం | లేదు |
| 24 | | 29/ఇ2 | | పట్టామెట్ట | 0.08 | బోయర్ సుధాకర్ తండ్రి యశ్వంత్‌రావు | స్వంతం | లేదు |
| 25 | 35/2 | 35/అ | 1.23 | పట్టామెట్ట | 0.31 | బి. సురేష్ తండ్రి శంకర్‌రావ్ | స్వంతం | 10.ఫెన్సింగ్ పోల్స్ & అండర్ గ్రౌండ్ పైప్ లైన్ |
| 26 | | 35/ఆ | | పట్టామెట్ట | 0.32 | బి. సుభాష్ తండ్రి శంకర్‌రావు | స్వంతం | 10.ఫెన్సింగ్ పోల్స్ & అండర్ గ్రౌండ్ పైప్ లైన్ |
| 27 | 36/2 | 36/అ1 | 0.08 | పట్టామెట్ట | 0.08 | బోయర్ రాజ్‌కుమార్ తండ్రి బి. ఉద్ధవ్ | స్వంతం | లేదు |
| 28 | 37/2 37/3 | 36/అ | 0.08 | పట్టామెట్ట | 0.05 | బి. శైలేష్ తండ్రి కేశవ్ | స్వంతం | లేదు |
| 29 | | 37/ఇ | 0.25 | పట్టామెట్ట | 0.10 | బి. గణపతి తండ్రి గంగారెడ్డి | స్వంతం | లేదు |
| 30 | | 37/ఈ | 0.30 | పట్టామెట్ట | 0.15 | బి భగవాండ్లు గంగారెడ్డి | స్వంతం | లేదు |
| | | | 6.10 | | 6.10 | | | |
| 4. ఖేదర్‌పూర్ గ్రామము భోరజ్ మండల్ (14-ఎల్ మైన్ డిస్ట్రిబ్యూటరి - 6 ఎల్ -సబ్ మైనర్ 10 ఎల్-మైనర్ కెనాల్) | | | | | | | | |
| 31 | 16/2 | 16/ఇ1 | 1.15 | పట్టామెట్ట | 0.39 | వి. ఆశన్న తండ్రి కిష్టయ్య | స్వంతం | లేదు |
| 32 | | 16/అ | | పట్టామెట్ట | 0.16 | గాలి ఆశన్న తండ్రి పోచన్న | స్వంతం | లేదు |
| 33 | 17/2 | 17/అ/1 | 0.03 | పట్టామెట్ట | 0.03 | గాలి అశోక్ తండ్రి ఆశన్న | స్వంతం | లేదు |
| 34 | 18/2 | 18/ఇ | 2.20 | పట్టామెట్ట | 0.26 | వి. నర్సింగ్ తండ్రి దేవన్న | స్వంతం | లేదు |
| 35 | | 18/ఆ | | పట్టామెట్ట | 0.26 | వి. రమేష్ తండ్రి దేవన్న | స్వంతం | లేదు |
| 36 | | 18/అ/1 | | పట్టామెట్ట | 0.28 | వి. బాపు తండ్రి ఉశన్న | స్వంతం | లేదు |
| 37 | | 18/అ/2 | | పట్టామెట్ట | 0.20 | వి. కవిత భర్త గజానంద్ | స్వంతం | లేదు |
| 38 | 24/2 | 24/ఇ | 3.02 | పట్టామెట్ట | 1.33 | బోయర్ సుధాకర్ తండ్రి బోయర్ యశ్వంత్ | స్వంతం | లేదు |
| 39 | | 24/ఉ/1 | | పట్టామెట్ట | 0.17 | బి. సంజయ్ తండ్రి గోపాల్ రావ్ | బి. ధనంజయ్ తండ్రి గోపాల్ రావ్ | లేదు |
| 40 | | 24/ఉ/2 | | పట్టామెట్ట | 0.32 | బి. ప్రశాంత్ తండ్రి గోపాల్ రావ్ | స్వంతం | లేదు |
| 41 | 25/2 | 25/ఇ | 0.35 | పట్టామెట్ట | 0.35 | అడప రమేష్ తండ్రి దేవన్న | స్వంతం | లేదు |
| 42 | 29/2 | 29/ఉ/1 | 0.24 | పట్టామెట్ట | 0.24 | బి. మాణిక్ రావ్ తండ్రి గంగారామ్ | బి. రామ్ కల తండ్రి మానిక్‌రావ్ | లేదు |
| మొత్తం | | | 8.19 | | 8.19 | | | |
| సంపూర్ణ మొత్తం | | | 21.18 | | 21.18 | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి,పునరావాస కల్పనకు పరదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి సంబంధిత వ్యక్తులందరికి తెలియజేయు నిమిత్యం జారీ చేయనైనది.

ఇంటర్ స్టేట్ లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు నిర్మాణమునకు అధ్యాయము-II మరియు III సామాజిక ప్రభావము ఈ నిభంధనలు ప్రతిపాదనకు వర్తింపబడవు.

భూమి యొక్క ప్లాన్, ఏదైన పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టరు (భూసేకరణ), రాజస్వమండల అధికారి గారి కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. తదుపరి తెలంగాణా ప్రభుత్వం / కలెక్టర్ మరియు సంబంధిత ప్రభుత్వం ఎంత భూమిని స్వాదినము చేసుకోవాలో నిర్ణయించుకొనే క్రమములో సెక్షన్ 12 ప్రకారం అధికారులు, ఉద్యోగులు వారి వద్ద పని చేసే కార్మికులకు పైన చూపిన భూములలో గల ఏదైన ప్రదేశంలోని ప్రవేశించి, సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూస్వరూపం తెలుపు భోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం ప్రత్యేక కలెక్టర్ అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఆ నోటిఫికేషన్ లో ఉదహరింపబడిన భూములకు సంబందించిన ఎవరూ ఎటువంటి లావాదేవీలు/తకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సెక్షన్ (15) ప్రకారం,ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపిన భూములలో ఎలాంటి సంబందమున్న వ్యక్తులైన భూసేకరణపై అభ్యంతరములున్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలోపు భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

రాజస్వ మండలాధికారి మరియు భూసేకరణ అధికారి, ఆదిలాబాద్ | అదనపు కలెక్టర్ ఆదిలాబాద్ | జిల్లా కలెక్టర్ ఆదిలాబాద్

DIPR RO No: 1108/LA-PP/ADVT/Pub/2025-26

## ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**మామడ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శనివారం పట్టణంలోని ఎంసిఎచ్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక సందర్శించారు. వివిధ వార్డులు, ల్యాబ్‌లు, టీకాల గది, మందుల నిల్వలు పరిశీలించి, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. టీకాలు, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, పారిశుద్ధ్యం, త్రాగునీరు, భద్రతా ఏర్పాట్లు మెరుగుపరచాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్ఎంవో రమేష్, విభాగాధిపతి సరోజ, ప్రోగ్రాం ఆఫీసర్ సౌమ్య, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, తహసిల్దార్ రాజు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వెయ్యాలి

**– అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకుంటే అభివృద్ధి జరుగుతుంది**

**– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి సుదర్శన్ రెడ్డి**



**ఖానాపూర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) :** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వెయ్యాలని మరిన్ని అభివృద్ధి పనులు జరగాలంటే అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటే నే అది సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి సుదర్శన్ రెడ్డి అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మాజీ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికలపై శనివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీని గతంలోని పాలకులు పట్టణా అభివృద్ధిని విస్మరించారని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు లోపే ఖానాపూర్ పట్టణాన్ని అభివృద్ధి దశలో తీసుకువచ్చామని దీనికి 15 కోట్లతో పలు వీధుల్లో నూతన సీసీ రోడ్లు మురికినీటి కాలువలు నిర్మాణం చేపట్టామని తాగునీటి సమస్య తీర్చేందుకు 22 కోట్ల అమృత పథకంలో కూడా తీర్చడం జరిగిందని అన్నారు ఖానాపూర్ పట్టణంలోని ప్రధాన రహదారి రోడ్డు వెడల్పు పనులు గతంలోని పాలకులు నిర్లక్ష్యం వల్ల ఆగిపోవడంతో ప్రజా ప్రభుత్వం ఆ పనులను పునరుద్ధరించి ప్రస్తుత రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయన్నారు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఖానాపూర్ పట్టణ ప్రజలు అధికార పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించి చిన్న మున్సిపాలిటీ ఖానాపూర్ అభివృద్ధి దశలో నడిపించేందుకు సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో మైనారిటీచైర్మన్ తాహర్బిన్ పీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజురా సత్యం ఏం సి వైస్ చైర్మన్ మాజీద్ జెడ్పి కోఆప్షన్ మాజీ సభ్యుడు యూసుఫ్మెమద్ ఖాన్ మండల పార్టీ అధ్యక్షులు ధోనికెని దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ఐక్యత రాగం మాటలకే పరిమితం...

**పార్టీల ఆదేశాల ముందు కుల సమీకరణలు విఫలం....**




**మంచిర్యాల, 7, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌గా తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల్లో బీసీలకు సంబంధించిన వివిధ కులాల మధ్య ఐక్యత సాధించాలన్న ప్రయత్నాలు పూర్తిగా నీరుగారి పోయినట్లు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. కార్పొరేషన్ నోటిఫికేషన్‌కు ముందే మున్నూరు కాపు, పెరిక, పద్మశాలి, ఎల్లాపి, ముదిరాజ్ తదితర బీసీ కుల సంఘాలు సమావేశమై, పార్టీలకు అతీతంగా బీసీలను మొదటి అంశంగా, తమ కులాలకు చెందిన వారిని రెండో అంశంగా పరిగణనలోకి తీసుకుని గెలిపించుకోవాలని తీర్మానించుకు న్నాయి. అయితే ఆ తీర్మానాలు ఎన్నికల రంగంలో అమలుకాకుండా పోయాయి. ప్రస్తుతం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలన్నీ బీసీ కులాలకు చెందిన అభ్యర్థులకే టికెట్లు ఇచ్చి పోటీకి దింపినప్పటికీ, వాస్తవ రాజకీయ పోరులో బీసీ గుర్తింపు గానీ, కుల సంబంధం గానీ పూర్తిగా పక్కన పడిపోయింది. బీసీ కార్డు, కుల గుర్తింపు అన్నీ ఎన్నికల రోజుకే కనిపించకుండా పోయాయి. ఈ పరిస్థితికి మూలకారణం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అగ్ర నాయకత్వం నుంచి వచ్చిన కఠిన ఆదేశాలేనన్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. విచిత్రంగా, తమ కులానికి చెందిన అభ్యర్థి ఎదుటి పార్టీలో ఉన్నాడన్న కారణంతోనే, అదే కులానికి చెందిన నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు తీవ్రంగా శ్రమిస్తూ, ఎదుటి అభ్యర్థిని ఓడించేందుకు పోటీపడుతున్నారు. "బీసీ లేదు.. కులం లేదు.. ఎదుటి పార్టీ ఓడిపోవాలి" అన్న భావన రాజకీయంగా పైచేయి సాధించిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అగ్ర నాయకత్వం మధ్యస్థాయి, కిందిస్థాయి నాయకులకు విధించిన 'గెలుపే లక్ష్యం' అనే కఠిన ఆదేశాలేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఆదేశాల నేపథ్యంలో, తమ కులానికి చెందిన వారైనా సరే, పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వెళ్లలేని పరిస్థితిలో స్థానిక నాయకులు చిక్కుకున్నారు. దీంతో, ఒకవైపు తమ కులానికి మద్దతు ఇవ్వాల్సిన సామాజిక ఒత్తిడి, మరోవైపు తాము ఉన్న పార్టీకి విధేయత చూపాల్సిన రాజకీయ బలవంతం మధ్య బీసీ నాయకులు అయోమయంలో పడిపోయారు. ఫలితంగా, "బీసీ మన బీసీ" అని పార్టీలకు అతీతంగా గెలిపించుకునే పరిస్థితి పూర్తిగా కనుమరుగైంది. దీంతో ఒకవైపు తమ కులానికి ద్రోహం చేస్తున్నామన్న మనస్తాపం, మరోవైపు పార్టీకి వ్యతిరేకంగా వెళ్లలేని రాజకీయ భయం మధ్య బీసీ నాయకులు నలిగిపోతున్నారు. మొత్తానికి, మంచిర్యాల మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ఐక్యత అన్నది మాటలకే పరిమితమై, వాస్తవ రాజకీయంలో మాత్రం పార్టీ రాజకీయాలే పైచేయిగా నిలిచినట్లు స్పష్టమవుతోంది. మొదటిసారిగా జరుగుతున్న కార్పొరేషన్ ఎన్నికలను బీసీల రాజకీయ శక్తిని గుర్తించే అవకాశంగా మలచాల్సిన ఈ ఎన్నికలను మూడు ప్రధాన పార్టీలు బీసీల మధ్య చీలికలు తెచ్చి, పరస్పరంగా ఢీకొట్టించేందుకు మాత్రమే ఉపయోగించుకున్నా యన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బీసీ అభ్యర్థి గెలవాలన్న ఆలోచన ఎక్కడా లేకుండా, "మన పార్టీ గెలవాలి... ఎదుటి పార్టీ ఓడిపోవాలి" అన్న సంకుచిత లక్ష్యంతోనే రాజకీయ రంగం నడుస్తోంది. ఇంకా దారుణమేమిటంటే... తమ కులానికి చెందిన అభ్యర్థి ఎదుటి పార్టీలో ఉన్నాడన్న కారణంతోనే, అదే కులానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అతని ఓటమి కోసం బహిరంగంగా పనిచేయడం మంచిర్యాల రాజకీయాల్లో కొత్త వికృతంగా మారింది. మధ్యస్థాయి, కిందిస్థాయి నాయకులకు "ఎలా అయినా గెలవాలి... కులం, బీసీ, సమాజం అన్న మాటలు మాకు అవసరం లేదు" అనే లక్ష్యాన్ని బలవంతంగా మోపడంతో, స్థానిక నాయకులు ఏమీ చేయలేని పరిస్థితిలో చిక్కుకున్నారు. ఫలితంగా "బీసీ మన బీసీ" అని ఐక్యంగా నిలబడే పరిస్థితిని కాంగ్రెస్–బీఆర్ఎస్–బీజేపీ పూర్తిగా నిర్వీర్యం చేశాయన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మొత్తానికి మంచిర్యాల మున్సిపల్ ఎన్నికల్లో బీసీలను రాజకీయంగా బలపర్చాల్సిన మూడు ప్రధాన పార్టీలు, వారిని కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూసి, అవసరం తీరిన వెంటనే పక్కకు నెట్టేశాయన్న విమర్శలతో ఎదుర్కొంటున్నాయి.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి



**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7, (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై సంబంధిత నోడల్ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశ కీలకమని పేర్కొన్న కలెక్టర్, ఎన్నికలు నిష్పక్షపాతంగా, ఎటువంటి అంతరాయాలు లేకుండా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వాలని, కౌంటింగ్ సిబ్బంది రాండమైజేషన్‌ను ఎన్నికల నిబంధనల ప్రకారం ఖచ్చితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్సుల రవాణా, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ఎన్నికల సామగ్రి సరఫరా వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో నిఘా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ, వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను ముందుగానే తనిఖీ చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, కౌంటింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు,



వారి ప్రతినిధులు, సిబ్బందికి సౌకర్యార్థం హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ నెల 8, 9 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అన్ని సదుపాయాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల నోడల్ అధికారులు భోజన్న, శ్రీనివాస్, శంకర్, రమణ, విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్పరాజ్, ఈ డి ఎం నదీమ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి





**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని మాతా, శిశు ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, రక్తపరీక్షల గది, స్కానింగ్ కేంద్రం, టీకాల గది, చిన్నారులకు పాలిచ్చే గది, మందుల గది, మరుగుదొడ్లు తదితర విభాగాలను పరిశీలించారు. పలు రిజిస్టర్లను తనిఖీ చేసి, అన్ని విభాగాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అవసరమైన టీకాలు, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించి, నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. చికిత్సల కోసం వచ్చిన మహిళలతో మాట్లాడిన కలెక్టర్, ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందుతుందని భరోసా కల్పించారు. పార్కింగ్ సమస్యలు లేకుండా చూడాలని, భద్రతా బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్ఎంవో రమేష్, విభాగాధిపతి సరోజ, ప్రోగ్రాం ఆఫీసర్ సౌమ్య, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, తహసిల్దార్ రాజు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను రంగం సిద్ధం





**మామడ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. నోడల్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సిబ్బంది శిక్షణ, కౌంటింగ్ స్టాఫ్ రాండమైజేషన్, ఎన్నికల సామగ్రి పంపిణీ, నిఘా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి ఫిబ్రవరి 8, 9 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల నోడల్ అధికారులు భోజన్న, శ్రీనివాస్, శంకర్, రమణ, విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్పరాజ్, ఈడిఎం నదీమ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రీడల ఎంపిక పోటీలు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్--2025-26లో భాగంగా నిర్మల్ జిల్లా స్థాయి క్రీడల ఎంపిక పోటీలు వాసవి వరల్డ్ స్కూల్ సమీపంలోని క్రీడా మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి సుమారు 800 మంది క్రీడాకారులు, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వాలీబాల్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, నెట్‌బాల్, ఫుట్‌బాల్, చెస్ తదితర క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, జిల్లా క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ నిమ్మల శ్రీధర్ రెడ్డి, ఎల్లపల్లి సర్పంచ్ భీమ్ రావు, పారపెల్లి సర్పంచ్ విద్యాసాగర్ రెడ్డి, పాత ఎల్లాపూర్ పీఈటి సంఘ ప్రతినిధులు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల వద్ద కరువైన కనీస సౌకర్యాలు

**క్షేత్రస్థాయికి వెళ్ళని సిబ్బంది కుర్చీకే పరిమితమైన ఏపీవో**



**జన్నారం, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి) :** ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరుగుతున్నా ఉపాధి హామీ పనుల వద్ద కూలీల క్షేమ సమాచారాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధి హామీ పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా,క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని జన్నారం మండల బిఆర్ఎస్ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీల కోసం ప్రతి పని ప్రదేశంలోనూ మంచినీరు,ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో కూలీలు తాగడానికి గుక్కెడు మంచి నీరు కూడా ఇంటి నుంచే తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు.ఎండ తీవ్రతకు ఎవరైనా స్పృహతప్పి పడిపోతే కనీసం ఓఆర్ఎస్ (ORS) ప్యాకెట్లు కూడా అందుబాటులో లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు.

**సిబ్బంది 'చూసీ చూడనట్లు' వ్యవహారం :** పనులను పర్యవేక్షించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్లు,ఇతర సిబ్బంది కేవలం హాజరు నమోదుకే పరిమితమవుతున్నారు. కూలీల ఇబ్బందులను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమవుతున్నారు.ఎండ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాల్సిన సిబ్బంది,ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కార్యాలయంలో కుర్చీకే పరిమితమైన ఏపీఓ (APO) :** మరీ ముఖ్యంగా,మండల స్థాయి అధికారి అయిన ఏపీఓ క్షేత్రస్థాయి పర్యటనలు చేసి పనుల నాణ్యతను, కూలీల సౌకర్యాలను సమీక్షించాల్సి ఉండగా కేవలం తన కార్యాలయంలో కుర్చీకే పరిమితమవుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కూలీలు ఎండలో మాడిపోతున్నా,కార్యాలయంలో కుర్చీలో కూర్చుని కాలక్షేపం చేస్తున్నారే తప్ప,క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయడం లేదని ఆరోపించారు.

**తక్షణమే చర్యలు తీసుకోవాలి :** ఎండలు మరింత ముదిరే లోపే ఉన్నతాధికారులు స్పందించి ప్రతి పని ప్రదేశంలో తక్షణమే మంచినీరు, టెంట్ ఏర్పాటు చేయాలి.అందుబాటులో మెడికల్ కిట్లు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలి.నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై,క్షేత్రస్థాయికి రాని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా బాధ్యత

**సర్పంచ్ మడావి రాజేష్**



**తిర్యాని ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో శనివారం స్థానిక సర్పంచ్ మడావి రాజేష్ పర్యటించి, ప్రజల తాగునీటి అవసరాల దృష్ట్యా చెడిపోయిన బోరింగ్లను దగ్గరుండి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమే ప్రజలకు సేవ చేయడం అని, ఆ దిశగానే తమ ప్రభుత్వం గ్రామాల్లో సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను వేగవంతం చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో, పార్టీ నాయకుల సహకారంతో తిర్యానిని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాన్యుల పక్షాన నిలబడి అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్ పడాల శేఖర్, శంకర్, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**జన్నారం, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని రోటి కూడా గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు ఉప్పు గంగన్న కుమారుడు ఉప్పు అనీల్ గత నెల 22వ తేదీన బైక్ యాక్సిడెంట్ లో తలకు తీవ్ర గాయమై కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు.తలకు తీవ్ర గాయాలు కావడంతో వైద్య ఖర్చులు అధికంగా ఉండడంతో, రోటిగూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అనీల్ వైద్య ఖర్చుల నిమిత్తం రూపాయలు 86,000 ఆ కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటిగూడ గల్ఫ్ కమిటీ అధ్యక్షుడు ఉప్పు తిరుపతి, వ్యవస్థాపకులు సేపూరి గోపాల్, మల్లారెడ్డి, శ్రీనివాస్ ,నరేష్, సతీష్, సురేష్, రమేష్, మల్లేష్, నాగేష్, గోపాల్ ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7, (ప్రజాజ్యోతి) :** జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తులు స్వీకరి స్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్‌తో కూడిన వెబ్‌సైట్‌ను ప్రారంభించి నట్లు ఆమె తెలిపారు. 2026--28 సంవత్సరాలకు గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడతాయని పేర్కొన్నారు. మీడియా యాజమాన్యాలు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఆ జాబితాలో ఉన్న అభ్యర్థులు https://ipr.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

## క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**జన్నారం, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి) :** క్షయ(టీబీ)వ్యాధి నిర్మూలన కు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా కృషి చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ లక్ష్మి లు అన్నారు. జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశానుసారం శనివారం రోజున జన్నారం గ్రామంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో 88 మందికి ఎక్స్రే పరీక్షలు, 10 మందికి థెమడ పరీక్షలు,హెచ్ఐవి 50 మందికి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ లక్ష్మి లు మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అజ్మీర కళావతి నందు నాయక్, పంచాయతీ కార్యదర్శి శ్రీపాల్, ఎస్ టి ఎస్ సురేష్, ఎక్స్రే టెక్నీషియన్ ప్రవీణ్, హెల్త్ అసిస్టెంట్లు పోచయ్య, రషీద్ ఖాన్ ఏఎన్ఎం శుభక్త ఆశాలు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న బిజెపి అభ్యర్థి.. వంగ శ్రీనాథ్ గౌడ్

- నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వాడను ఆదర్శవంతంగా వాడుగా అభివృద్ధి పరుస్తాం
-డబల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి
- నాగర్ కర్నూల్ జిల్లా
- ఎండబెట్ల గ్రామంలో హోరాహోరీ పోరు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు, బిజెపి అభ్యర్థి తమదైన శైలిలో, కేంద్ర సంక్షేమ ఫలాలను కాలనీవాసులకు వివరిస్తూ ప్రచారంలో ముందు వరుసలో దూసుకొని వెళ్తున్నారు . ఎండబట్ల గ్రామంలో గ్రామ ప్రజలతో గడపగడపకు కలియ తిరుగుతూ..గ్రామం





లోని పలు సమస్యలను కాలనీ వాసులతో అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలర్ అభ్యర్థి వంగ శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ.. చదువుకున్న వ్యక్తిగా తమను ఒకసారి కౌన్సిలర్ అభ్యర్థిగా మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రచారంలో భాగంగా కోరారు. అదేవిధంగా పల్లెలు కానీ పట్టణాలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యం అవుతుందన్నారు. తమ కొడుకుగా గ్రామ సేవకునిగా భావించి కౌన్సిలర్ గా గెలిపించాలని యువతకు విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్ గా గెలిస్తే కాలనీలో మౌలిక వసతులు కల్పనకు అహర్నిశలు కృషి చేస్తూ, మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రచారంలో గ్రామ యువకులు మహిళలు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి

నిస్వార్థ సేవకు నిదర్శనం జనసేన:హీరో తనీష్ అల్లాడి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి): జనసేన పార్టీ ఆవిర్భవించి సిద్ధాంతాలు నచ్చి ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వంలో భాగస్వామ్య కల్పించే సీట్లు గెలిపించి నందుకు అక్కడి ప్రజలకు యువతకు మౌలిక వసతులు కల్పనకు కట్టుబడి పనిచేస్తుందని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర స్టార్ క్యాంపెయినర్ తనీష్ అల్లాడి అన్నారు. శుక్రవారం రాత్రి నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని 2,5,7 వార్డులలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన పార్టీ




బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం కమిటీ సభ్యులు,మఖ్తల్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర స్టార్ క్యాంపెయినర్ తనీష్ అల్లాడి రోడ్ షో నిర్వహించారు. ముందుగా తనీష్ అల్లాడి మఖ్తల్ పట్టణంలోని జాతీయ రహదారిపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడుతూ తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేయడం జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనాలకు అభ్యర్థులకు యువతకు మున్సిపాల్టీలోని ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం పనిచేస్తుందని ఆయన అన్నారు. తమ పార్టీ పోటీలో ఓడిన గెలిచిన ప్రజల సేవ చేయడానికి ఎప్పుడూ ఉంటుందని కావున మఖ్తల్ మున్సిపాలిటీ ప్రజలు నిస్వార్థ సేవ చేయడానికి జనసేన పార్టీని ఆదరించాలని తనీష్ అల్లాడి ప్రజలను కోరారు. రోడ్ షోలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం కమిటీ సభ్యులు,మఖ్తల్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్,జనసేన అభ్యర్థులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండవ డివిజన్‌లో గులాబీ జోష్... చెరుకు శాంతి భూషణ్ గౌడ్ ప్రచారం

- అభివృద్ధే అజెండా అంటూ బీఆర్ఎస్ అభ్యర్థికి పెరుగుతున్న ప్రజా మద్దతు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ రెండవ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా చెరుకు శాంతి భూషణ్ గౌడ్ పోటీ చేస్తున్నారు. డివిజన్ వ్యాప్తంగా ఆయన చేపట్టిన ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుండగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. కాలనీలు, గల్లీలు, వీధులు తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుసుకుంటున్న శాంతి భూషణ్ గౌడ్, డివిజన్‌లో నెలకొన్న సమస్యలను స్వయంగా తెలుసుకుంటున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల లోపాలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు. ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధే తమ ఏకైక లక్ష్యమని స్పష్టం చేస్తున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన నాటి సంక్షేమ పథకాలు, పట్టణాభివృద్ధి కార్యక్రమాలు నేడు



ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, అదే దిశగా రెండవ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్‌గా ఎన్నికైతే ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఉత్సాహంగా మద్దతు తెలుపుతున్నారు. రెండవ డివిజన్‌లో గులాబీ జెండా ఎగరేయాలని బీఆర్ఎస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. కారు గుర్తుకు ఓటు వేసి చెరుకు శాంతి భూషణ్ గౌడ్‌ను గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

# స్ట్రాంగ్ రూమ్‌లపై కట్టుదిట్టమైన భద్రత

- పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ జానకి
- బ్యాలెట్ పత్రాల భద్రతలో ఎలాంటి లోపం ఉండకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బ్యాలెట్ పత్రాల భద్రత, ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ దరావత్ జానకి శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మునిసిపాలిటీల ఎన్నికల అనంతరం బ్యాలెట్ పత్రాల నిల్వ, కౌంటింగ్ నిర్వహణ ఇక్కడే జరగనున్న నేపథ్యంలో భద్రతా చర్యలను సమగ్రంగా సమీక్షించారు. బారికేడింగ్, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత తప్పనిసరిగా అమలు చేయాలని, 24 గంటల సీసీ కెమెరా నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనధికార వ్యక్తులకు ప్రవేశం లేకుండా కఠిన నియంత్రణ వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో అభ్యర్థులు, ఏజెంట్లు, అధికారులు వేర్వేరు మార్గాల ద్వారా ప్రవేశించేలా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందుగానే



పార్కింగ్ ప్రణాళిక రూపొందించాలని, అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్స్ సిద్ధంగా ఉండాలని చెప్పారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర పోలీస్ పహారా కొనసాగించాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ డీఎస్పీ గిరిబాబు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ మోతీ రామ్, రూరల్ ఎస్సై విజయ్ కుమార్ తదితర పోలీసులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత

- బండమీదిపల్లిలో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ జానకి
- భయంలేకుండా ఓటు హక్కు వినియోగానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత



కట్టుదిట్టం చేయాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ బండమీదిపల్లి ప్రాంతంలో గల పోలింగ్ కేంద్రాలను శనివారం ఆమె సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఫిబ్రవరి 11న జరగబోయే ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఓటర్ల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కాంపౌండ్ వాల్ లేని ప్రాంతాల్లో తాత్కాలిక బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల అదనపు పోలీసు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ చట్టసౌకర్యాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ–కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మహబూబ్‌నగర్‌లో చేసిన అభివృద్ధే బీఆర్ఎస్ కు గుర్తింపు : శ్రీనివాస్ గౌడ్
-శ్రీనివాస్ కాలనీ నుంచి మెట్టుగడ్డ వరకు విస్తృత ఎన్నికల ప్రచారం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ కాలనీ, పద్మావతి కాలనీ, మెట్టుగడ్డ, వెంకటేశ్వర కాలనీలలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలను నేరుగా కలుసుకుని బీఆర్ఎస్ పార్టీకి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమి కోసం కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలు అలాంటి రాజకీయాలకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రతి అడుగులో కనిపిస్తోందని పేర్కొన్నారు. ఒక జిల్లా ఆసుపత్రి మాత్రమే ఉండగా పేదల కోసం 1000 పడకల ఆసుపత్రిని తీసుకువచ్చామని తెలిపారు. పట్టణ ఇమేజ్ పెంచేందుకు ఐటీ టవర్, అమర్ రాజా కంపెనీ వంటి పరిశ్రమలను ఏర్పాటు చేయించామని గుర్తుచేశారు. రైతులకు సాగునీరు అందించేందుకు పాలమూరు ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశామని, మిగిలిన పనులు పూర్తి చేస్తే నీళ్లు పొలాలకు చేరుతాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి పట్టణాభివృద్ధికి నిధులు సమీకరించామని



తెలిపారు. ఇండ్లు నిర్మించి ఇస్తే కాంగ్రెస్ నాయకులు వాటిని కూలగొట్టారని, అంధుల గృహాలను కూడా ధ్వంసం చేశారని ఆరోపించారు. రోడ్ల విస్తరణ, ప్రతిరోజు తాగునీరు, మురుగు కాలువల నిర్మాణం వంటి కనీస వసతులను బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, కాలనీల్లో ఉన్న సమస్యలను గుర్తించి సమగ్రంగా పరిష్కరిస్తామని శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# డబల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం

- 15 వార్డులో తెప్ప గాయత్రి ముందంజ
- ప్రచారంలో దూసుకెళ్తున్న తెప్ప విష్ణు
- కౌన్సిలర్లుగా ఒక్కమారు అవకాశం ఇవ్వండి
- కాలనీని అభివృద్ధి చేసి చూపెట్టుతం
- 15..23 వార్డుల ఇంచార్జ్ జిల్లా అధ్యక్షురాలు బల్మూరి జానకి

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు 15వ వార్డు బిజెపి అభ్యర్థులైన తెప్ప జానకి తెప్పా విష్ణు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా వార్డుల ఇంచార్జ్ బల్మూరి జానకి కౌన్సిలర్ అభ్యర్థులు తెప్ప



గాయత్రి తెప్ప విష్ణు వారు మాట్లాడుతూ. రాష్ట్రాలు గాని,పట్టణాలు గానీ నగరాలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం డబల్ ఇంజన్ బిజెపి సర్కార్ తోనే సాధ్యం అవుతుంది అని ఈ సందర్భంగా వారు వ్యాఖ్యానించారు. లేకపోవడం అందుబాటులో ఉన్న రెఫెర్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అదేవిధంగా నిరుద్యోగ



కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలైన సిసి రోడ్స్, డ్రైనేజ్ స్ట్రీట్ లైట్ ల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు. కటిక దరిద్రంలో జీవిస్తున్న పేదలకు ఆవాస్ యోజన స్కీం ద్వారా లక్ష రూపాయల వరకు లోన్లు ఇప్పిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటు లేక ఎన్నో ప్రాణాలు గాలిలో హరిస్తున్నాయని ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు అందుబాటులో యువతకు ఉపాధి కల్పించే విధంగా వార్డులలో ప్రత్యేక దృష్టి సాధించి వారికి ఉపాధి కల్పించే దిశగా బిజెపి పార్టీ అండదండలుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒక్క మారు కౌన్సిలర్గా తమను కాలనీవాసులు ఆశీర్వదించి తమ అమూల్యమైన ఓటు కమలం గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాలనీవాసులకు కౌన్సిలర్ అభ్యర్థులు ఇంచార్జ్ బల్మూరి జానకి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు, బల్మూరి జానకి, స్టేట్ కౌన్సిల్ సభ్యుడుబుసిరెడ్డి సుబ్బారెడ్డి, బీసీ మోర్చా ఇంచార్జ్ బాలకృష్ణ యాదవ్, నాయకులు మంజుల మహేశ్వరి లోహిత్ రెడ్డి ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజలతో కలిసి... ప్రజల కోసమే

- బండమీదిపల్లిలో మారేపల్లి సింధు ఇంటింటి ప్రచారం
- కాంగ్రెస్ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డికి మద్దతుగా మహిళలతో మమేకం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 11వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డి తరఫున ఆయన సతీమణి మారేపల్లి సింధు బండమీదిపల్లిలో ఇంటింటి



ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం స్థానికుల్లో మంచి స్పందనను రాబట్టింది. కాలనీలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను నేరుగా కలుసుకున్న సింధు, వారి సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, మౌలిక వసతుల లోపాలు వంటి అంశాలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా సింధు మాట్లాడుతూ "ప్రజలతో కలిసి... ప్రజల కోసమే" పనిచేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, డివిజన్ అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే నాయకత్వాన్ని అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఇంటింటి ప్రచారంలో మహిళలు, యువకులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలుపడంతో 11వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడుతోందని కార్యకర్తలు పేర్కొన్నారు.

## బీజేపీతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

- 21వ డివిజన్‌లో గుండ సంతోష్ విస్తృత ప్రచారం
- ఇంటింటి పర్యటనలతో ప్రజా సమస్యలపై అవగాహన
– కమలం గుర్తుకు మద్దతు కోరిన అభ్యర్థి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ 21వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థిగా గుండ సంతోష్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్ పరిధిలోని కాలనీలు, గల్లీలు, వీధులు విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా



తెలుసుకుంటూ తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల లోపాలను పరిశీలించారు. కార్పొరేటర్‌గా ఎన్నికైతే వీటిని ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గుండ సంతోష్ మాట్లాడుతూ బీజేపీతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పట్టణాభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, అదే దిశగా 21వ డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇంటింటి ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని గుండ సంతోష్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. 21వ డివిజన్‌లో బీజేపీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## కాంగ్రెస్ పార్టీకి.. సంక్షేమ ఫలాలే శ్రీరామరక్ష

-ఏడవ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) పేదింటి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ఫలాలు, అందుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి సంక్షేమ ఫలాలే శ్రీరామరక్షగా నిలుస్తాయని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ఏడో, ఎనిమిది వార్డులో బరిలో ఉన్న అభ్యర్థులతో కలిసి ముమ్మురంగా ప్రచారం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అనంత అలివేలమ్మ బాదం రమేష్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాలనీ వాసులకు కోరారు. కాలనీలో ఉన్న సమస్యలను విడుదలవారీగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో రెండేళ్ల కాలంలో సంక్షేమ ఫలాలు అయినా రైతు భరోసా, ఆరోగ్యశ్రీ,,మహాలక్ష్మి , గృహజ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం బట్టి పథకాలను అమలు చేస్తామని ప్రచారంలో భాగంగా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా పట్టణ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో నీటి సమస్యల నివారణపై ఖాజీపూర్ లో గ్రామసభ

మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి ఫిబ్రవరి07: మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో రానున్న ఎండాకాలంలో తలెత్తే త్రాగునీటి సమస్యల నివారణపై శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభలో పాల్గొన్న ఎంపీడీవో రామన్న,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చేన్నయ్య మాట్లాడుతూ,వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎండాకాలంలో నీటి సమస్యలు తలెత్తే గ్రామాలను ముందుగానే గుర్తించి, అవసరమైన ప్రాంతాల్లో అదనపు బోర్లు ఏర్పాటు చేయడం, ఉన్న బోర్లకు ఎక్స్‌టెన్షన్ పైపులైన్లు వేయడం, నల్లాలకు ఆన్–ఆఫ్ ఫిట్టింగ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.గ్రామస్తులకు త్రాగునీటి ఇబ్బందులు ఎదురుకాకుండా సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణ చర్యలు చేపడతామని హామీ



ఇచ్చారు.గ్రామసభలో ప్రజలు లేవనెత్తిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండి.షాజిల్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చేన్నయ్య,ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ ఎం.సాయప్ప,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు కె.గోవిందు, బి.శాంతకుమార్, కె.బాలకృష్ణ,గ్రామస్థులు కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కుమారు స్వామితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

## ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, ఫిబ్రవరి 07, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అన్ని వార్డులను సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యత తనదైతే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రజలదేనని అన్నారు. పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక డీపీఆర్ ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, నూతన డిగ్రీ కాలేజ్, ప్రభుత్వ ఆస్పత్రి, మహిళా డైరీ, దామెర చెరువు అభివృద్ధి వంటి పనులు చేపట్టామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, ఓట్ల కోసం వచ్చే టీఆర్ఎస్, బీజేపీ మాటలను నమ్మవద్దని కోరుతూ పట్టణ అభివృద్ధి కోసం అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి..

## - ఏమ్మెల్సీ సిరికొండ





**పరకాల, ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 15వ వార్డులో ఏమ్మెల్సీ సిరికొండ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ అభ్యర్థి వేణు గోపాల మూర్తి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పరకాల పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పాలనలో పరకాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తోగిటి శంకరా చారి, కోటేశ్వర్, రాజు, పరమానందం, నరసింహ, ప్రసాద్ వినయ్, ఉత్తమ్, మోహన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో నిండుకుండలా పర్వతగిరి రిజర్వాయర్

## - హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు





**పర్వతగిరి, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోనే సాగునీటి వనరుల్లో ఒకటైన పర్వతగిరి రిజర్వాయర్ (పెద్ద చెరువు) నీటి మట్టం గత కొన్ని రోజుల నుంచి నుండి వస్తున్న ఎస్సారెస్పీ కాలువ నీటితో రోజు రోజుకు పెరుగుతూ నిండుకుండలా మారి రేపో మాపో మత్తడి పోసి దిశకు చేరుకుంది. వర్షకాలం ఆరంభం నాటికి కొంత నీటి మేరకే ఉన్న రిజర్వాయర్ ఇటీవల వదిలిన ఎస్సారెస్పీ కెనాల్ నుంచి భారీగా నీరు రావడంతో పర్వతగిరి రిజర్వాయర్ జల కలను సంతరించుకుంది. అడుగున్నర నీరు వస్తే చెరువు మత్తడి పోసే అవకాశం ఉండటంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్ జల కలను సంతరించుకోవడంతో వరి నాట్లు ముగింపు దశకు చేరుకున్నాయి.



# బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి..

## - కాంగ్రెస్ పాలనలో అవినీతి.. - ఏమ్మెల్సీ సిరికొండ, ధర్మారెడ్డి..





**పరకాల, ఫిబ్రవరి 07, (ప్రజా జ్యోతి) :**
పరకాల మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం ఇంటింటికి వచ్చే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్సీ, తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ.. అమలుకాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రెండున్నరేళ్ల పాలనలో పరకాలలో ఒక్క శాశ్వత అభివృద్ధి పని కూడా చేయలేదని ప్రశ్నించారు. గతంలో సీఎం కేసీఆర్ చొరవతో పరకాల పట్టణ రూపురేఖలు మారాయని, రోడ్లు, లైటింగ్, వంద పడకల ఆసుపత్రి, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు వంటి అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పాలనకు, కాంగ్రెస్ పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యానించారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో పరకాలకు ఒక్క రూపాయి కూడా రాలేదని అన్నారు. ఈ నెల 9న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరకాలకు రానున్నారని, భారీ ర్యాలీ, సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పేదల విద్యకు పేదరికం అడ్డు కాకూడదు





**డాక్టర్ పల్లెపాడు దామోదర్, కార్యదర్శి సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్**

**ఆత్మకూరు, ఫిబ్రవరి 07,(ప్రజాజ్యోతి) :** పేదల విద్యకు పేదరికం అడ్డు కాకూడదనీ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తెలిపారు. శనివారం ఉదయం సర్వోదయ యూత్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మరియు అగ్రంపాడ్ శ్రీ విశ్వభారతి హై స్కూల్లో అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లెపాడు దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి చదవాలి అన్నారు, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎలాంటి బలహీనతలు ఉండరాదని ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలని , బలహీనతలు జయించిన వారే బలవంతులు అవుతారని అన్నారు. విద్యార్థులు చదువులతోపాటు ఆటలు ,వ్యక్తిత్వ వికాసం పై దృష్టి పెట్టాలని అన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా లో సుమారు 500 మంది విద్యార్థిని,విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపన్యాసం, వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి, ప్రోత్సహిస్తామని తెలియజేసారు. విద్యార్థులకు సమాజం లో జరిగే అంశాల పట్ల అవగాహన కల్పించి వారిని చైతన్య పరుస్తున్నామని అలాగే పెదా విద్యార్థులకు స్కాలర్ సిప్స్ ఇప్పించి ఉన్నత స్థాయి కి ఎదగడానికి సంస్థ సహకరిస్తుదని అన్నారు. ముఖ్యం గా బాలల హక్కులు, రక్షణ చట్టాలు, సహకార వ్యవస్థలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మొదలగు విషయాలను తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ నిర్వహించిన పోటీలో గెలుపొందిన 18 మంది విద్యార్థులకు బ్యాగ్స్,నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సర్వోదయ ఫీల్డ్ ఆఫీసర్ చాపర్తి రవీందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ





**దామెర, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి) :** శ్రీరామ్ ఫౌండేషన్ చైర్మన్ గురిజాల శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి చేశారు. శనివారం దామెర మండలం ఊరుగొండ గ్రామం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ గురిజాల శ్రీరామ్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టణ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా రాణించాలనే లక్ష్యంతో శ్రీరామ్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ఇది కీలక దశ అని, ఈ సమయంలో సరైన స్టడీ మెటీరియల్ మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి, ఉన్నత చదువులు అభ్యసించి దేశానికి సేవ చేసే ప్రతిభవంతులుగా ఎదగాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వేల్పుల రాజ్ కుమార్, గండు ముఖేష్, దామసాని మనోజ్, గండు పరుశురాం,కిరణ్,సుధాకర్, ఉపాధ్యాయులు గణపతి, విజయ ప్రభ, అనిత, వసుంధర, సౌజన్య పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలలో 11,12, వార్డులో విస్తృతంగా ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది





**నర్సంపేట ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 11,12 వ వార్డు ముగ్దుంపురం,రాజపల్లి, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించినా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గ్రామ సభల తీర్మానం లేకుండా,ప్రజల ఆమోదం లేకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలో కలపడం జరిగింది. గ్రామాల ఉనికిలేకుండా చేసింది. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని విలీన గ్రామాల ప్రజలకు లేకుండా పోయింది. ముగ్దుంపురం, రాజపల్లి గ్రామాలలో పార్టీ ప్రభుత్వంలో సంపూర్ణంగాఅభివృద్ధి జరిగింది. రాజపల్లి లాంటి ఆదర్శవంతమైన చారిత్రక గ్రామాన్ని విడగొట్టింది కాంగ్రెస్ పార్టీ.. ఓటమి భయంతో గ్రామాలను విడదీసి,విలీనం చేసినా ఎమ్మెల్యేకు,కాంగ్రెస్ నుండి పోటీచేసిన అభ్యర్థులకు ఓటుతో బుద్ధి.చెప్పాలి.రాజపల్లి,ముగ్దుంపురం గ్రామాల అభివృద్ధికి నేను తెచ్చిన నిధులను రద్దు చేసి అభివృద్ధిని అడ్డుకున్న ఎమ్మెల్యే గ్రామీణా ప్రాంతాలలో ఉన్నా రైతులకు,మహిళలకు ,యువకులకు అన్నివర్గాల ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీనీ ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓడించాలి..ఈ కార్యక్రమంలో విలీన గ్రామాల ఎన్నికల కన్వీనర్,రూరల్ మండల ఎన్నికల కన్వీనర్,పార్టీ ప్రధాన కార్యదర్శి,మండల నాయకులు,క్లస్టర్ బాధ్యులు,సర్పంచ్లు, ఎంపిటిసి లు గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18 వ వార్డు విశ్వకర్మ వీధిలో ఇంటింట ప్రచారం చేసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా18వ వార్డు పరిధిలో ఉన్న విశ్వకర్మ డెవలప్మెంట్ కమిటీ హాల్ ఉ ఎన్ జి ఓ స్ డెవలప్మెంట్ కమిటీ హాల్ నీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.గతంలో తాను 2014 లో శాసనసభ్యుడిగా ఉన్న సమయంలోనే విశ్వకర్మ డెవలప్మెంట్ కమిటీ హాల్ కు 10 లక్షల రూపాయలు మంజూరు చేయించానని.10 లక్షల రూపాయల పనులు కూడా ఆనాడే పూర్తి చేసుకోవడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.గత ఎమ్మెల్యే నయా పైసా కూడా విశ్వకర్మ డెవలప్మెంట్ కమిటీ హాల్ కి మంజూరు చేయించలేదని 5 సంవత్సరాల పదవి కాలం కేవలం మాటలతో కోటలు కట్టడానికే పరిమితం అయిపోయాడని అని అన్నారు. తాను మాత్రం చేసేదే చెప్తాను.. చెప్పిందే చేస్తాను అని అన్నారు.ఈ సందర్భంగా వారు మరో 20 లక్షల రూపాయలు విశ్వకర్మ డెవలప్మెంట్ కమిటీ హాల్కి 25 లక్షల రూపాయలు ఎన్జీవోస్ కాలనీ డెవలప్మెంట్ హాల్ కి మంజూరీ చేయిస్తానని హామీ ఇచ్చారు.అదే విధంగా తన సొంత ఖర్చులతో వేబ్రిడ్జి ఎంట్రన్స్ నందు కమాన్ ఏర్పాటు చేయిస్తానని అన్నారు.. 18వ వార్డు ప్రజలంతా ఐక్యతతో.. అభివృద్ధిని స్వాగతించాలని తెలుపుతూ.. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన లక్కర్స్ రజిత రమేష్ చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.అన్ని విధాల తను అండగా ఉంటానని హామీ అన్నారు.. కార్యక్రమంలో విశ్వకర్మ రాష్ట్ర కార్యదర్శి కురుమిళ్ళ సుదర్శన చారి,జిల్లా అధ్యక్షులు కురుమిళ్ళ రమేష్,విశ్వకర్మ డివిజన్ కమిటీ కన్వీనర్ కురుమిళ్ళ ధర్మచారి,మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం,పట్టణ అధ్యక్షులు కస్వోజుల బ్రహ్మచారి,18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి లక్కర్స్ రజిత రమేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి మియాపురం గోవర్ధన్,పట్టణ కోశాధికారి కల్వచర్ల సుధాకర్,రాగి సతీష్,విశ్వకర్మ పట్టణ సహాయక కార్యదర్శులు పాల్వంచ వెంకటేశ్వర్లు,నందిగామ బ్రహ్మచారి,గంగోజుల రవి చారి,కల్వచర్ల సత్యం,వీరాచారి,దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు..

# మీ ఇంటి బిడ్డగా సేవ చేస్తా

## 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గంట కళావతి



**పరకాల, ఫిబ్రవరి 07, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గంట కళావతి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి ముంగిట బొట్టు పెడుతూ, "అవ్వ ఆశీర్వదించి గెలిపించండి... మీ ఇంటి ఆడబిడ్డగా సేవ చేస్తా" అంటూ ఓటర్లను హృదయపూర్వకంగా అభ్యర్థించారు. 12వ వార్డులో గంట కళావతి చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశేష స్పందన లభించింది. "ఎప్పటి నుంచో మమ్మల్ని కలుస్తూ మా సమస్యలను తెలుసుకుంటున్నావు... నీకే మా ఓటు" అంటూ పలువురు ఓటర్లు ఆమెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గంట కళావతి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో ప్రజల ముందుకు వచ్చానని, తనను ఆశీర్వదిస్తే 12వ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మీ ఇంటి బిడ్డగా సేవ చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.

# చూపరులను కనువిందు చేస్తున్న రిజర్వాయర్ పరిసర ప్రాంతాలు

కనుచూపు మేరంతా పచ్చదనం పరుచుకున్న దట్టమైన వరి పొలాలు ... చుట్టూ పేర్చినట్లున్న కొండలు, గుట్టల పై శివాలయం పక్కనే తాటి చెట్ల వనం, వీటన్నిటికీ మధ్యలో విశాలమైన జలాశయం... ఇదీ పర్వతగిరి రిజర్వాయర్ భౌగోళిక స్వరూపం. చెరువుగా ప్రసిద్ధిగాంచిన ఈ రిజర్వాయర్ నిండాలంటే కుంభవృష్టి కురవాల్సిందే. అయితే వేసవిలో ఎండలు మండిపోయినా.. వానాకాలం మొదలైనప్పటి నుంచీ వర్షం చినుకు కురవక పోయినా ఈసారి జలసిరితో తొణికిసలాడుతోంది. ముందుచూపుతో గోదావరి జలాల్ని తరలించడంతో (రిజర్వాయర్) పెద్ద చెరువులో జలకళ ఉట్టిపడుతోంది. చెరువు నిండటంతో రబీ/ఖరీఫ్ సాగుకు పుష్కలంగా నీరు అందుబాటులోకి రావడంతో రైతులు ఆనందంలో మునిగిపోయారు. సాగు పనులు వేగవంతమై, వ్యవసాయం పండుగలా మారిందని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# పేద కుటుంభాలకు అండగా ఎస్అర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఫిబ్రవరి 7ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టపురం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన గిద్దె యాకయ్య ఇటీవల మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపతి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, స్థానిక నాయకులు అయిన ఇదురు యాకయ్య, ఇదునూరి స్వామి, యాకన్న, గిద్దె యాకయ్య, గిద్దె సోమయ్య, గిద్దె అంజయ్య, మాడిపెల్లి కుమార్, అశోక్, ప్రవీణ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మోసపోకండి

## - చల్లా ధర్మారెడ్డి





**పరకాల, ఫిబ్రవరి 07, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ 14వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి పడిదెల దీప్తి రాకేష్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి, ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నేతల మాయమాటలను నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని హెచ్చరించారు.కాంగ్రెస్ వైఫల్యాలకు బుద్ధి చెప్పాలంటే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ పాలనలోనే పరకాల పట్టణం అభివృద్ధి సాధ్యమైందని గుర్తు చేశారు. ఈ ప్రచారంలో మున్సిపాలిటీ ఎన్నికల కోఆర్డినేటర్, మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మోత్కూర్ మున్సిపల్ కేంద్రం 4వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి జ్యోతి ఇంటింటి ప్రచారం జోరు

మోత్కూరు ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని 4వ వార్డు పరిధిలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కస్తూరి జ్యోతి ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. కొండగడప కస్తూరి జ్యోతి కాలనీలో వీధివీధినా ప్రజలను కలుస్తూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటూ విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు



త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలపై తమ ఆవేదనను అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, గెలుపు తర్వాత కాలనీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి జ్యోతి హామీ ఇచ్చారు. ప్రచారంలో మాట్లాడుతూ “పార్టీ కోసం కాదు. ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చాను. 4వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే నా సంకల్పం” అని తెలిపారు. ఇంటింటి ప్రచారానికి మహిళలు, యువత నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో 4వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం నెలకొంటున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## మోత్కూర్ మున్సిపల్ కేంద్రం 8వ వార్డులో బిఆర్ఎస్ మద్దతుతో

### సిపిఎం అభ్యర్థి కూరపాటి జయమ్మ

మోత్కూరు ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డు అభివృద్ధే నా లక్ష్యం కూరపాటి జయమ్మ మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డులో కౌన్సిలర్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి కూరపాటి జయమ్మ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డులోని కాలనీల్లో ప్రజలను నేరుగా కలుస్తూ, వారి



సమస్యలను తెలుసుకుంటూ ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా స్థానికులు త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాల సమస్యలను అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, గెలుపు అనంతరం 8వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కూరపాటి జయమ్మ హామీ ఇచ్చారు. ప్రచారంలో మాట్లాడుతూ “బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సిపిఎం అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చాను. పదవి కోసం కాదు... ప్రజల సేవ కోసం పోటీ చేస్తున్నాను. 8వ వార్డు అభివృద్ధే నా ఏకైక లక్ష్యం” అని తెలిపారు. ప్రచారానికి మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలుపుతున్నారు. 8వ వార్డులో అభ్యర్థికి అనుకూల వాతావరణం నెలకొంటున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి

### 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పాము అనిత


ఆలేరు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)
గతంలో బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు వార్డు అభివృద్ధి ఏమి జరగలేదు కాబట్టి ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి అని 8 వార్డు అభ్యర్థి పాము అనిత ఓటర్లను కోరారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో



భాగంగా ఇల్లు ఇల్లు తిరుగుతూ ఓటర్లను కలిసి ఓటు వేయాలని చెప్తున్నారు. వార్డులో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి నా వంతు ఎంతో కృషి చేశామన్నారు. అదేవిధంగా గెలిపించినట్లయితే ఇంకా ఇందిరమ్మ ఇండ్లు ఏప్రిల్ నెలలో మంజూరు చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి రాష్ట్ర మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, బాలదే రాములు, మల్రెడ్డి వెంకటరెడ్డి, పరంజ్యోతి, మధు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరిక

ఆలేరు ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని మూడో వార్డుకు చెందిన డివైఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి మంగ అరవింద్, సిపిఎం పార్టీ నాయకులు మంగ మౌనిక, మొగిలిపాక కృష్ణ, పత్రి దయాకర్, గంధ మల్ల శోభన్ బాబు, యువజన సంఘం నాయకులు శ్రావణ్



ఉదయ్ కార్తీక్ వంశీ భరత్ నాని భాను బాబా చింటూ చరణ్ శివ భరత్ వికాసుల తోపాటు మరో వందమంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో కీలకమైన పాత్ర పోషించాలని వారికి సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, నాయకులు కొలుపుల హరినాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, ఏడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బింగి లతా రవి, నాలుగో వార్డు అభ్యర్థి బీజాని కళ్యాణి మధు, మూడో వార్డు అభ్యర్థి యట శివ, రెండో వార్డ్ అభ్యర్థి కనకమ్మ వెంకటేష్, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేదల గుడిసెల్లో ఇందిరమ్మ వెలుగులు

### పేదల గూటికి ఎమ్మెల్యే ఐలయ్య

### ఆలేరులో మారుతున్న పేదల బతుకులు

ఆలేరు ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి)
ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా సాగుతుండడంతో నిరుపేద ల సొంతింటి కళా నిజమవుతుంది. ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై గల వ్యక్తితో సుమారు 3,500 ఇండ్లతోపాటు ఇంకా అదనంగా 200 ఇండ్లు ముఖ్యమంత్రి చొరవతో మంజూరు చేయించుకున్నాడు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ అవుతుండడంతో పారదర్శకత నెలకొంది. పూరి గుడిసెలు అద్దె ఇల్లు కష్టాల నుంచి పేదలకు విముక్తి కలిగిస్తూ వారిని ఇంటి యజమానులు చేయడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయి. క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేసేందుకు



చురుగ్గా పనిచేసిన అధికారులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. గతంలో ఇల్లు రాణి అర్హులకు ప్రాధాన్యతనిస్తూ మంజూరు పత్రాలు అందజేస్తుండడంలో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లువిరుస్తుంది. అభివృద్ధి సంక్షేమ ధ్యయంగా ఆలేరు నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇళ్ల అమలులో ఆదర్శంగా నిలిచేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు పేదవాడి గూడు కోసం ఆయన చూపుతున్న పట్టుదలతో నియోజకవర్గంలో నిరుపేదల తలరాతలు మారుతున్నాయి.
తొందరగా ఇల్లు కట్టు పోడేలు పట్టు గ్రామంలో ఎవరు అయితే ముందుగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసి ఇళ్లలోకి వెళ్తారో వారికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పట్టు బట్టలు పెట్టి పొడేలు బహుమానంగా ఇస్తారు. అందుకు గ్రామంలో ప్రతి ఒక్కరు పట్టుదలతో మీరు ముందు చేయాలని పోటీతత్వంతో ఇండ్ల నిర్మాణం చాలావరకు పూర్తి చేశారు.
వికలాంగులకు పేదవారికి 50 బస్తాల సిమెంటు ఆలేరు నియోజకవర్గం లో ప్రతి వికలాంగుడికి 50 బస్తాల సిమెంటు ఎమ్మెల్యే ఐలయ్య ఇస్తూ పేదవారు ఎవరైనా సహాయం కోసం వెళ్తే వారికి కూడా 50 బస్తాల సిమెంటు ఉచితంగా ఇస్తున్నారు. ప్రభుత్వం ఐదు లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేసుకోమని చెప్పడంతో పాటు దానికి తోడు ఎమ్మెల్యే సహకారం 50 బస్తాల సిమెంటు ఇవ్వడంతో రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గం లో



ఇండ్ల నిర్మాణం మొదటి స్థానంలో ఉన్నది. నియోజకవరానికి 3500 ఇండ్లు మంజూరు అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డితో కొట్లాడి ఇంకా 200 ఇండ్లు అదనంగా మంజూరు చేయించి వాటిని కూడా నిర్మాణ దశలో ఉంచారు.
అధికారులతో ఎప్పుడూ ఫోన్లో ఉండడం ఇండ్ల నిర్మాణం చేసే అధికారులతో ఒక సామాన్య మనిషిలాగా ఎప్పుడు వారి వెంబడే ఉండి ఇండ్ల నిర్మాణం ఎంతవరకు అవుతుంది అందరికీ డబ్బులు పడ్డాయి ఏమైనా అవకతవకాలు ఉన్నాయా అని నిరంతరం అధికారుల తో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే నాయకుడు ఎమ్మెల్యే ఐలయ్య .
సొంతింటి కల ఎమ్మెల్యే సంకల్పం
ఐలి శ్రీనివాస్ మంతపురి గ్రామస్థుడు

ఎన్నికల సమయంలో పేదల కష్టాలను కల్లారా చూసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పింకుటిల్లలో నివాసముంటూ తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే ఇండ్లు నిర్మాణం బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుంది అనుకున్న కానీ పది సంవత్సరాలు ఒక్క ఇల్లు మంజూరు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మా గ్రామానికి 47 ఇల్లు మంజూరు చేశారు. వాటి నిర్మాణం 40 ఇండ్లు పూర్తయ్యాయి.
పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతిక
సుదగాని నరసయ్య మంతపురి గ్రామస్థుడు
పార్టీలకు అతీతంగా పేదవాడి కి సొంతింటి కల సహకారం చేసేందుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషి ఆమోగం. ఇందిరమ్మ ఇల్లు కేవలం ఒక ప్రభుత్వ పథకం కాదు అది ప్రతి పేదవాడికి ఒక గౌరవం. గతంలో అద్దె భవనాల్లో ఉండే వాళ్ళం ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వెంటనే ప్రభుత్వం ఐదు లక్షలు ఇచ్చి ఇండ్లు నిర్మించుకోమని చెబితే వెంటనే పూర్తి చేశా. ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటా.
పైలేటు గ్రామపంచాయతీ గా చేయడం అదృష్టం
గ్రామ సర్పంచ్ సతీష్ రెడ్డి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా మండలానికి ఒక పైలెట్ గ్రామపంచాయతీగా నియమించాలని చెప్పడంతో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవతో మా గ్రామాన్ని పైలెట్ గ్రామపంచాయతీగా ఎంచుకున్నాడు గ్రామంలో ప్రతి సమస్య తీరుస్తున్నాడు. ఇటీవల గ్రామంలో మొదటి ఇల్లు పూర్తి కావడంతో వారికి పట్టు బట్టలు పెట్టి పొడేలు బహుమానంగా ఇచ్చాడు. అందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

# గులాబీ జెండాకు మోత్కూరు ప్రజల అండ

మోత్కూరు ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ 4వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కొండ శోభ ఇంటింటి ప్రచారం జోరు
మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో గులాబీ జెండాకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోంది. మోత్కూర్ మున్సిపాలిటీ 4వ వార్డు పరిధిలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కొండ శోభ కొండగడప కాలనీలో ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు.
కాలనీ వీధులన్నీ తిరుగుతూ ప్రజలను నేరుగా కలుస్తూ, వారి సమస్యలను తెలుసుకుంటూ అభ్యర్థి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుద్ధ్యం వంటి అంశాలను స్థానికులు అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. గెలుపు అనంతరం వార్డు అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని కొండ శోభ హామీ ఇచ్చారు. ప్రచారంలో మాట్లాడుతూ, “బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే మా బలం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 4వ వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తాను” అని




అభ్యర్థి పేర్కొన్నారు.
ఇంటింటి ప్రచారానికి మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని గులాబీ జెండాకు తమ మద్దతు తెలిపారు. 4వ వార్డులో బిఆర్ఎస్ పార్టీకి అనుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.


# ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా కొండమడుగు ఎల్లస్వామి అడుగులు

### -హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

### - 2వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి)
ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యల పరిష్కారమే నిదర్శనంగా నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో బలహీన వర్గాల సంక్షేమానికి సంబంధించి అమలవుతున్న పథకాలు ప్రజల నుంచి విస్తృత ఆదరణ పొందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఇంటింటి కొండమడుగు ఎల్లస్వామి ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ, కొండమడుగు ఎల్లస్వామి ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ, సమస్యలను తన బాధ్యతగా తీసుకుని పరిష్కారానికి ముందుకు వస్తారని తెలిపారు.





ప్రధాన లక్ష్యంగా తీసుకుని, సబ్బండ వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటున్నారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమై, వారి అవసరాలను నేరుగా తెలుసుకుంటూ పరిష్కార దిశగా అడుగులు వేయడం ఆయన సేవా దృక్పథానికి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ, ప్రతి వర్గానికి న్యాయం చేకూర్చే దిశగా కృషి చేయడం వల్ల రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మద్దతు ఆయనకు లభిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ, వ్యక్తిగత లాభాలకు అతీతంగా పనిచేస్తున్న నాయకుడిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సేవలు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే తన విజయానికి పునాదులని పేర్కొన్న ఆయన, ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు.

# అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

### 6వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అన్నేపాక శ్రీనివాస్

హాలియా,ఫిబ్రవరి7(ప్రజా జ్యోతి)
మున్సిపల్ ఎన్నికల్లో హాలియాలోని ఆరవ వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అన్నేపాక శ్రీనివాస్ అన్నారు.శనివారం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆరవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేసింది శూన్యం అన్నారు.ప్రజల ఆశీర్వాదంతో మరో రెండేళ్లలో కేసీఆర్ పరిపాలన వస్తుందని చెప్పారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను తన సమస్యగా భావించి అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అన్నేపాక శ్రీనివాస్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి,రిక్కల ఇంద్రసేనారెడ్డి,కర్ణ నర్సిరెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష

### కాంగ్రెస్ తోనే తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యం

### కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

### ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తుంగతుర్తి, ఫిబ్రవరి 7,(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉన్నారని తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్,తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల 13 వ వార్డు ఇన్చార్జి గుడిపాటి సైదులు, 14 వ వార్డు ఇన్చార్జి ఇందుర్తి వెంకటరెడ్డి, 2 వ వార్డ్ ఇన్చార్జి రేగటి రవి, అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుమలగిరి పట్టణంలో శనివారం ఆయా వార్డు అభ్యర్థుల కు మద్దతుగా ఇంటింటి ప్రచారం హోరెత్తించారు. ఈ మేరకు స్థానిక నాయకులతో



కలిసి గడపగడపకు వెళ్లి తమ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి కౌన్సిలర్ లుగా గెలిపిస్తే వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. పేదవాడి కలను నిజం చేయడానికి ముందుకు సాగుతుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు పాటుపడతారని తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటి పై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తే అన్ని వార్డులను ఎమ్మెల్యే సామెల్ అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏల్సోజు నరేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, రేగటి వెంకటేష్, దాసరి శీను, నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల రద్దుతో శ్రమజీవులకు అన్యాయం జరుగుతుంది

- ఈనెల 12 న దేశవ్యాప్తంగా సిఐటియు నిరసనలు నిర్వహిస్తున్నట్లు వెల్లడి
- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బషీర్
- నందికొండ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు వ్యతిరేక విధానాలు సామాన్య శ్రమజీవులకు నడ్డి విరుస్తోందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీర్ అన్నారు,శనివారం నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ అశోక్ రెడ్డి కి కార్మిక సంఘం నాయకులతో కలిసి కలిసి,కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా షేక్ బషీర్ మాట్లాడుతూ,దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి,కార్పొరేట్ లకు మేలు చేసేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు,బ్రిటీష్



కాలం నాటి బానిసత్వ పని పద్ధతులను గుర్తు చేస్తూ, పని గంటలను మళ్లీ 12 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు కొత్త చట్టాల వల్ల కార్మికులకు కనీస వేతనం అడిగే హక్కు ఉండదనరు,ఉద్యోగ భద్రత పూర్తిగా కరువవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.
రైతులు,పేదలపై కేంద్ర ప్రభుత్వం కేవలం కార్మికులనే కాకుండా,రైతు సంక్షేమాన్ని కూడా దెబ్బతీస్తోందనరు,విద్యుత్ సంస్కరణల పేరుతో వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి రైతులపై భారం వేస్తున్నారు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు నిధుల కోత విధిస్తున్నారు,ప్రజా వ్యతిరేక చట్టాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటంలో కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనలని బషీర్ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు మహేష్, ఇమ్మానుయేలు,శివ,జానీ,లక్ష్మి ,తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి

ఫిబ్రవరి 7 వేములపల్లి (ప్రజా జ్యోతి)
మండలంలోని మొల్కపట్నం గ్రామంలో గంజి పుల్లమ్మ అనారోగ్యం కారణంగా శనివారం మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జేరిపోతుల గిరిబాబు,పందుల జానికిరాములు, కానుగ రాములు, నవీన్, నాగరాజు, శేఖర్, అర్జున్, లింగయ్య, నాగేందర్, వినోదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

– తెలంగాణ ప్రగతి శిల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ పిలుపు



**దర్పల్లి:07/పిబ్రవరి (ప్రజా జ్యోతి)** ఈరోజు ధర్పల్లి మండల కేంద్రం లో దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. టియుసిఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మెలో సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి =, రమేష్ పిలుపునిచ్చారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులు కోట్లాదిమంది పాల్గొని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేయనున్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని ప్రతి ఉద్యోగి వర్కర్ కి పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటి చట్టాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంతో కేంద్ర ప్రభుత్వం మొండి తనాని విడినాడి ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేయాలని లేనియెడల భవిష్యత్తులో తీవ్రమైన పోరాటాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఫిబ్రవరి 12వ తేదీ జరిగే సమ్మెలో బీడీ కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు, పంచాయతీ వర్కర్స్ ,మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడీలు హమాలీలు ,, విద్యుత్తు, హాస్పటల్, బ్యాంకు ,పోస్ట్ ఆఫీస్, రైల్వే వివిధ ఉద్యోగులు అందరు కూడా అధిక సంఖ్యలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో టి యు సి ల్(ఃఖజ×) జిల్లా నాయకులు, ఆశన్న, మండల నాయకులు,సాయిలు, వీలాష్, సులోచన, సాయవ్వ, ౼, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ విగ్ర ప్రతిష్టాపన మహోత్సవం







**ధర్పల్లి :ఫిబ్రవరి/07 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి కురుమ సంఘం కురుమ యూత్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన మల్లన్న స్వామి ఆలయ ఉత్సవాలు ఈరోజు (శనివారం) ప్రారంభమయ్యాయి స్వామివారితో పాటు శివపంచాయతన ఎల్లమ్మ విగ్రహాలను మహిళలు మంగళారతులు పట్టుకొని ఊరేగింపుగా యాగశాల మండపానికి ధర్పల్లి పుర వీధుల గుండా ఊరేగింపుగా ఈనెల తొమ్మిదిన విగ్రహ ప్రతిష్ట 11న కళ్యాణం అన్న ప్రసాదం నిర్వహిస్తున్నాట్టు కుర్మా సంఘాలు సభ్యులు తెలిపారు ఐదు రోజులపాటు ఈ కార్యక్రమానికి భక్తులు తల్లి రావాలని కోరుతున్నారు అందులో భాగంగా ఈరోజు ఉదయం 6:30 గంటలకు శ్రీ మేడలమ్మ ఒ గొల్ల కేతమ్మ సహిత శ్రీ ధర్పల్లి మల్లన్న స్వామి, ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం, గణపతి పూజ నిర్వహించి మల్లన్న స్వామి గుడి వద్ద ప్రారంభం అయ్యింది మరియు ఇప్పుడు అనగా ఉదయం 9 గంటలకు శ్రీ మేడలమ్మ ,గొల్ల కేతమ్మ సహిత మల్లన్న, ఎల్లమ్మ అమ్మవార్ల విగ్రహాల ఊరేగింపు కలదు కావున ధర్పల్లి గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# 100% శాతం పన్నుల వసూలు పూర్తి చేయాలి



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 7** ఇందల్వాయి డిచ్పల్లి డి ఎల్ పి ఓ శ్రీనివాస్ గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు పాలకవర్గం సభ్యులతో సమన్వయం చేసుకొని 100% శాతం పన్నుల వసూలు పూర్తిచేయాలని డిఎల్పిఓ శ్రీనివాస్ సూచించారు. శనివారం ఇందల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు ఇంటి పనులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని సూచించారు. వేసవికాలం సమీపిస్తున్న దృశ్య గ్రామంలో ఎక్కడ తాగునీటి ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ లోకాని గంగమణి గంగారంకు సూచనలు చేశారు. తొలిసారిగా గ్రామ పంచాయతీకి వచ్చిన డిఎల్పిఓను సర్పంచ్ లోకాన్ని గంగమని ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ లు శాల్వాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి భరత్ బిల్ కలెక్టర్ పోచయ్య తదితరులున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

# అందించిన ముత్యాల సునీల్ కుమార్



**మెండోరా ఫిబ్రవరి/07 (ప్రజాజ్యోతి)** మెండోరా మండల కేంద్రానికి చెందిన మాకూరి గంగు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించగా, వారి ఆర్థిక పరిస్థితిని గుర్తించి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ ,ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గుండోజి రవి, రాజేశ్వర్ , గంగాధర్, సాయి రెడ్డి, రాజన్న, కరీం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మానవతా దృక్పథంతో పలువురు ముందుకు వచ్చి వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు.

# మన వార్డు అభివృద్ధి లక్ష్యముగా ఒక ఓటు మార్పు కోసం



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 7** నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ చైతు గుర్తు పార్టీ తరఫున శ్రీమతి బొద్దిరే నాగమణి స్వామి కౌన్సిలర్గా పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీంగల్ మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపల్ గా పేరు తెస్తానని బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుస్తానని భీంగల్ పట్టణానికి కోర్టు తీసుకొని వచ్చే క్రమంలో ముందున్నానని అభివృద్ధిలో సిసి రోడ్లు డ్రైనేజీ వాటర్ సమస్యకు కాంగ్రెస్ పార్టీ నుంచి నిధులు తీసుకొని వచ్చానని ఆరవ వార్డులో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని నన్ను ప్రజలందరూ ఆశీర్వదించి కౌన్సిలర్ గా ప్రజలు ఓటు వేసి తనను గెలిపిస్తే వార్డులో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 6వ వార్డ్లో నెలకొన్న తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల లోపాలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి మున్సిపాలిటీ ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతానన్నారు. శ్రీమతి బొద్దిరే నాగమణి స్వామి కాంగ్రెస్ పార్టీ చైతు గుర్తు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్గా పని చేస్తానని, వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. శ్రీమతి బొద్రి రే నాగమణి స్వామి ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తు పార్టీని గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు.

# కామారెడ్డిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార భేరి

– షబ్బీర్ అలీ, అజారుద్దీన్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల పై ధ్వజం – ఈ ప్రచారంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్





**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 7.. (ప్రజాజ్యోతి)** పట్టణంలోని 19, 20, 21, 22, 23, 24, 25 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ ఉధృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ అహంకారం వీడితేనే అభివృద్ధి సాధ్యం. స్థానిక ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు. ఎమ్మెల్యే గెలిచినప్పటి నుండి ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదు. గతంలో ఏమీ చేయని వ్యక్తి, రేపు చేస్తాడనే నమ్మకం మాకు లేదు, ప్రజలకు అసలే లేదు.అధికార గర్వం ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించానని చెప్పుకోవడం తప్ప, కామారెడ్డి కోసం ఆయన సాధించిన ఘనత ఒక్కటీ లేదు. అధికార అహం నెత్తికెక్కితే చిన్న, పెద్ద అనే వ్యత్యాసం ఉండదు. కేసీఆర్ అంతటి వాడే తన అహంకారంతో నేడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందని గుర్తుంచుకోవాలి.ప్రజా సేవకులే గెలవాలి ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులు మృదు స్వభావులై ఉండాలి.వార్డులోని ప్రతి సమస్యను తమ ఇంటి సమస్యగా భావించి పరిష్కరించే వారికే ప్రజలు పట్టం కట్టాలి.అభివృద్ధికి ఓటు వేయండి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే సమన్వయ లోపంతో అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రతి ఒక్కరూ ఆలోచించి, అభివృద్ధిని కోరుతూ కాంగ్రెస్కు ఓటు వేయాలి.రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ స్వర్ణయుగం. మంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ మాట్లాడుతూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోంది. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తున్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. రైతు భరోసా రైతులకు ఎకరాకు రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారు. ఉద్యోగ నియామకాలు: గత రెండేళ్లలో దాదాపు 51,000 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల ఆశాజ్యోతిగా నిలిచారు. మైనారిటీ సంక్షేమం కోసం మైనారిటీల విద్య, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.అభివృద్ధి కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలిఅని అజారుద్దీన్ ప్రజలకు పిలుపునిచ్చారు.మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరేళ్ల శారద మాట్లాడుతూనాడు ఇందిరమ్మ పాలనలో మహిళలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, నేడు తెలంగాణలో మళ్ళీ అభయహస్తం గ్యారంటీల ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో మహిళల ఆర్థిక, సామాజిక భద్రతను చాటుతోంది. అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, స్థానిక నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి

# ద్వేయం ప్రజల సంక్షేమమే లక్ష్యం

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 7. (ప్రజాజ్యోతి)** 43 వ వార్డు అభ్యర్థి సోమన్న గారి రాజు వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని కామారెడ్డి పట్టణంలోని 43వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సోమన్న గారి రాజు తెలిపారు. ఈ మేరకు వార్డులో శనివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డులో ఆయా సంఘాల ప్రతినిధులతో మాట్లాడారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ఆరోగ్య సమస్యలపై ఆరా తీస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమన్న గారి రాజు.. వార్డులో ఉన్న సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తానన్నారు. వార్డు సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున.. వార్డుకు ప్రత్యేక నిధులు తీసుకువస్తానని సోమన్న గారి రాజు తెలిపారు. ఓటువేసి గెలిపిస్తే వార్డు సభ్యులకు సేవకునిగా ఉంటానని తెలిపారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. గెలిచిన అనంతరం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తానని పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా ఎలాంటి అడ్డంకులు, ఇబ్బందులు లేకుండా తనను నేరుగా కలవవచ్చన్నారు. సమస్య ఏదైనా పరిష్కారానికి తానే ముందుంటానని స్పష్టం చేశారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని కోరారు.

## 2వ సాధారణ మున్సిపల్

# ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

– కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి
– సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్




**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 7. (ప్రజాజ్యోతి)** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ లు పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో పని చేయాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. అలాగే ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు.అంతకుముందు మాస్టర్ ట్రైనర్లు తడ్వాయి శ్రీనివాస్, నర్సింగరావు పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి అవగాహన కల్పించారు.అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పూర్తి నిష్పక్షపాతత్వం, పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని సూచించారు. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి చిన్న తప్పిదానికి కూడా అవకాశం లేకుండా విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు.కౌంటింగ్ సూపర్వైజర్లు మరియు అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అవగాహన కౌంటింగ్ సిబ్బందికి కల్పించబడిందని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లోని

# రూమ్ నెంబర్ 25లో యథాతథంగా ప్రజావాణి

– అదనపు కలెక్టర్ విక్టర్

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 7. (ప్రజాజ్యోతి)** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం ఉన్నప్పటికీ, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా కొనసాగుతుందని అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ, ప్రజల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) లో ఉన్న రూమ్ నెంబర్--25లో యథావిధిగా సమర్పించవచ్చని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# చెక్కుల అందజేత



**కమ్మర్పల్లి ఫిబ్రవరి 7,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండలం హసకొత్తూర్ గ్రామం లో శనివారం రోజున గోపాల్ సాయన్న 20000, భరత్ లాల్ 20000, శేరాల శాంత 14000ముగ్గురికి సి ఏంఅర్ ఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. లబ్దిదారులు మాట్లాడుతూ మన బాల్కొండ నియోజక వర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి మాకు ఇట్టి సహాయం చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి, ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్,పాలక వర్గ సభ్యులు పెద్ది సృజన్, కనక నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు మంద పల్లి మహేందర్,సుమంత్ మరియు అల్గోట రాము లు పాల్గొన్నారు

# మధ్యాన్నభోజనం తనిఖీ





**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 7,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం కొంసంద్రం పాఠశాల లో శనివారం రోజున గ్రామ సర్పంచ్ రాకేష్ తనిఖీ చేశారు. విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. అయన వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మి నారాయణ అమ్మ ఆదర్శ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్,, లత, జ్యోతి, నాసిరా బేగం, లక్ష్మి, బుచ్చక్క ఉన్నారు

## కిశోర బాలిక

## స్వీయ క్రమ శిక్షణ, పొదుపు, వ్యక్తిగత పరిశుభ్రత



**ధర్పల్లి: ఫిబ్రవరి/ 7 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఈరోజు 8వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యార్థినిలకు కిశోర బాలిక అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పొదుపు మరియు స్వీయ క్రమశిక్షణ వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్పల్లి గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ డి. లక్ష్మీ కమ్యూనిటీ కోఆర్డినేటర్ అనురాధ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## విద్యార్థి దశలోనే పుస్తక రచన గొప్ప అలవాటు



**సిద్దిపేట, ఫిబ్రవరి 07, (ప్రజాజ్యోతి) :** విద్యార్థి దశలోనే పుస్తకాలు రచించడం అనేది అత్యంత ప్రశంసనీయమైన అలవాటని, ఇది భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ప్రతిభ డిగ్రీ కళాశాల విద్యార్థి పొట్టి వెంకటేష్ స్వయంగా రచించిన ఆధునిక కంప్యూటర్ వ్యవస్థలో వస్తున్న మార్పులు అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవారిని ఎంతో గొప్పగా చూసేవారని, కానీ నేటి మారుతున్న కాలానికి అనుగుణంగా కేవలం కంప్యూటర్ పరిజ్ఞానం మాత్రమే సరిపోదని అన్నారు. కంప్యూటర్ రంగంలో నిలదొక్కుకోవాలంటే దానిలో లోతైన జ్ఞానం, నైపుణ్యాలు అవసరమన్నారు. ప్రస్తుతం ఆధునిక కంప్యూటర్ వ్యవస్థలను కృత్రిమ మేధస్సు శాసిస్తున్నదని, అందుకు అనుగుణంగా విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అప్పుడే భవిష్యత్తులో కంప్యూటర్ రంగంలో మంచి స్థానం సంపాదించగలుగుతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలను భారతీయులే ముందుండి నడిపించడం మన దేశానికి గర్వకారణమన్నారు. భారత యువత ప్రతిభ ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తున్నదని కొనియాడారు. ఇంత చిన్న వయసులోనే కృత్రిమ మేధస్సు కు సంబంధించిన అంశాలపై పుస్తకాన్ని రచించడం, అది కూడా సులభమైన పదజాలంతో అందరికీ అర్థమయ్యేలా రూపొందించడం నిజంగా హర్షణీయమని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తన పుస్తక రచనకు పూర్తి స్థాయిలో ప్రోత్సహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్య ప్రకాష్ కి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల యాజమాన్యం ఇచ్చిన సహకారం వల్లే ఈ స్థాయికి చేరుకోగలిగానని అన్నారు.

## సీసీ కెమెరాలతో గ్రామ భద్రత: తొగుట సిఐ లతీఫ్



**కొండపాక ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):-** సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని తొగుట సిఐ లతీఫ్ పేర్కొన్నారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి లో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం శనివారం సర్పంచ్ తో పాటు గ్రామస్తులతో కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించి వాటి ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఉండడంతో భద్రతతో పాటు రక్షణ ఉంటుందని ఏదైనా సంఘటన జరిగితే వాటి ఫుటేజీల ఆధారంగా వెంటనే చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ వెంకటేశం మూడు కెమెరాలు ఏర్పాటుకు, గ్రామానికి చెందిన రామ్ రెడ్డి ఒక కెమెరా ఏర్పాటుకు ముందుకు వచ్చారు. అలాగే గ్రామస్తులంతా కలిసి లక్ష 5వేల రూపాయలను జమ చేశారు. రెండు రోజుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని వాటి నిర్వహణ పర్యవేక్షణ గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచ్ తో పాటు విలేజ్ పోలీస్ తీసుకుంటారని తెలిపారు.

## అప్పుల బాధతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కొండపాక ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):-** కొండపాక మండలం అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రంగు దశరథం 35 అనే వ్యక్తి అప్పుల బాధ భరించలేక ఉరివేసుకొని హత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మీబాబు తెల్పిన వివరాల ప్రకారం.. అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రంగు దశరథం మేస్త్రి పని చేస్తున్నాడు. అతనికి భార్య తేజస్విని ఇద్దరు కొడుకుల సంతానం ఉన్నారు. గతంలో మేస్త్రీగా పని చేస్తుండగా కింద పడిపోవడంతో నడుము విరిగిపోయింది. ్దాంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఇటీవల తన తండ్రి మరణించడంతో కుటుంబ ఆర్థిక భారం మరింత పెరిగింది. దానికి తోడు ప్రైవేట్ బ్యాంకు నుండి రుణం తీసుకున్నడు. కలత చెందిన ఆయన శుక్రవారం రాత్రి భార్య పిల్లలతో కలిసి భోజనం చేసి గదిలోకి వెళ్లి తలుపు మూసుకున్నాడు. రాత్రి తలుపు తెరవమని పలుమార్లు అడిగినా స్పందన లేకపోవడంతో కిటికీ ద్వారా చూడగా ఇంటి పైకప్పులోని చెక్క దిమ్మకు చీరతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. అప్పుల భారం తట్టుకోలేక, జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని భార్య తేజస్విని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

### బెజ్జంకి మండలాన్ని
## వెంటనే కరీంనగర్ జిల్లాలో కలపాలి

– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి



**బెజ్జంకి ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి):** బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో వెంటనే కలపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గతంలో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా రాజకీయ లబ్దికోసం సిద్దిపేట జిల్లాలో చేర్చారని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గుండ్లపల్లి బహిరంగ సభలో నాటి టీపీసీసీ అధ్యక్షులు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ లో కలుపుతామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ను కరీంనగర్ లో కలుపుతామన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మండలాన్ని కరీంనగర్ లో కలుపుతామని మాట్లాడకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మౌనం వీడి, మండలాన్ని తిరిగి కరీంనగర్ లో చేర్చేలా, చొరవ చూపాలని కోరారు. లేనిచో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం చేపడతామని పోతిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ స్థంభాలు

– భవిష్యత్‌లో ప్రమాదాలు జరిగే అవకాశం



**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి7 (ప్రజాజ్యోతి):-** నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ స్థంబాలు ప్రధాన రహదారి పక్కనే పాతడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎన్సాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి లో వారు మాట్లాడుతూ గ్రామంలో గత 15 రోజుల నుండి 33 కె వి విద్యుత్ స్థంబాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, అవి పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు నిబంధనల ప్రకారం 33 ఫీట్ల పక్కన స్థంబాలు పాతాల్సి ఉండగా కొన్ని చోట్లలో కనీస నిబంధన కూడా పాటించలేదని ఆరోపించారు. కొన్ని చోట్ల డాంబర్ రోడ్డు సైతం తవ్వేసి మరీ స్తంభాలు పాతడానికి ఏర్పాట్లు చేశారని తెలిపారు. గ్రామ పరిధిలో పాత విద్యుత్ పోల్స్ స్థానంలో కొత్త పోల్స్ పాతుతున్నామని చెప్పి పాత వాటికి సుమారు 5 నుండి 7 ఫీట్ల బయట పాతడం వలన భవిష్యత్తులో రోడ్డు వెడల్పు జరిగితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ విషయం పై ఎన్ని సార్లు అభ్యంతరం తెలిపినప్పటికీ అధికారులు పనులు నిర్వహిస్తున్నారని అన్నారు. నిబంధనల ప్రకారంగానే విద్యుత్ లైన్స్ బిగించాలని లేనిచో నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు.



## ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు అధిక ఆదాయం

– రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం – రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు











**నంగునూరు ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):-** అయిల్ ఫామ్ పంట తో రైతులకు అధిక ఆదాయం వస్తుందాని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు శనివారం నాడు మండలం పరిధిలోని నర్మెట గ్రామంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను పరిశీలిచారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల చివరిలో గాని వచ్చే నెల మొదటి వారంలో గాని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను పరిశీలించటం జరిగింది అన్నారు ఇంకా చిన్నచిన్న పనులు మరియు క్లీనింగ్ తప్ప దాదాపు పనులు పూర్తయ్యాయి. నాలుగు మెగావాట్ల కెపాసిటీ గల ఆయిల్ ఫామ్ పిప్పి తో కూడిన వ్యర్థాలతో విద్యుత్ జనరేషన్ చేసే ప్లాంట్ కూడా పూర్తవుతుంది. పనులు మొత్తం పూర్తి కాగానే ఫ్యాక్టరీ ని ప్రారంభించడానికి ముఖ్యమంత్రి సమయం తీసుకొని ఫ్యాక్టరీ లోనే మూడు రోజులపాటు రైతు మేళ నిర్వహించి ఆయిల్ ఫామ్ పంటలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేసి వ్యవసాయ యాంత్రికరణ, అదునాతన వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శన మరియు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులచే రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 120 మెట్రిక్ టన్నుల వరకు గెలలను ప్రాసెస్ చేసే అవకాశం ఉన్న ఈ ఫ్యాక్టరీ ఉత్తర తెలంగాణ వరప్రదాయంగా మారుతుంది అన్నారు. రాష్టంలోని అన్ని జిల్లాలలో పండిన ఆయిల్ ఫామ్ పంటను ఇక్కడ ప్రాసెస్ చేసే కెపాసిటీ ఈ ఫ్యాక్టరీ కి ఉంది అన్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన సంతకం పెట్టిన. ఒకటిన్నర సంవత్సరంలోనే ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేశాము. ఆరోజు ఆయిల్ ఫామ్ గెల ఒక మెట్రిక్ టన్నుకు 12000 రూపాయలు మాత్రమే ఉండే ఇప్పుడు 24,456 రూపాయలుగా పెరిగింది. మన రాష్టంలో నిర్ణయించే ఆయిల్ ఫామ్ గెలల ధరనే దక్షిణ భారత దేశంలో అమలవుతుంది. రాష్ట్రంలో మూడు, నాలుగు సంవత్సరాల నుండి ఆల్ఫా మొక్కలను పెట్టడం జరిగింది అవి కోతకు రాగానే ఫ్యాక్టరీ అందుబాటులో ఉండాలని వేగంగా నిర్మించడం జరిగుతుంది అన్నారు. ముఖ్యమంత్రి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించడంతోపాటు ఆయిల్ రిఫైనరీ యూనిట్ నిర్మించడానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది అన్నారు దేశంలో ప్రస్తుతం 12 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతుంది. ఇంకా దేశంలో 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగు చేయవలసిన అవసరం ఉంది. సిద్దిపేట జిల్లాలో 14 నుండి 15 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతుంది. లక్ష కోట్ల రూపాయల విలువైన ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. రైతులకు ఎలాంటి నష్టం కలగజేయని ఆయిల్ ఫామ్ పంటను పండించేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కొరకు పనుల పరిశీలించటం జరిగింది అన్నారు. రైతులకు ఎలాంటి మార్కెటింగ్ ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తున్నాము. ఎకరాకి లక్ష రూపాయల పైన ఆదాయం వచ్చే ఏకైక పంట ఇది. దేశంలోనే అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన ఫ్యాక్టరీ ఇది. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆయిల్ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఉద్యానవన శాఖ డైరెక్టర్ మరియు ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ భాష, ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, ఆయిల్ ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తొగుట మండలం అభివృద్ధి

– తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి – మండల కేంద్రంలో మూడు అంగన్వాడీ భవనాలకు భూమి పూజ





**తొగుట, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తొగుట మండల అభివృద్ధి జరుగుతుందని తొగుట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి తెలిపారు. శనివారం తొగుట మండల కేంద్రంలో మూడు అంగన్ వాడి కేంద్రాలకు తొగుట సర్పంచ్ పాగాల శోభ కొండల్ రెడ్డి తో కలిసి చెరుకు విజయ్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తుందని, చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తొగుట మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత కరెంట్, మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం వంటి ఎన్నో ప్రజా ప్రయోజన పతాకాలు ప్రవేశ పెట్టి బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న శాశ్వత అంగన్వాడి భవనాలకు నేడు భూమి పూజ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గతంలో మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి గ్రామాల అభివృద్ధి కి ఏవిదంగా కృషి చేశారో ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిసి సూపర్వైజర్ శ్రీలేఖ అంగన్వాడి టీచర్లు వసంత, అనిత, మాధవి, ఉప సర్పంచ్ తిరుపతి, పార్టీ అధ్యక్షుడు భరత్ తేజ, వార్డు సభ్యులు వినోద్, మధు రెడ్డి, పవన్ రెడ్డి, కాసర్ల యాదగిరి, అఖిల్, రామస్వామి సుల్తాన్, మహేష్ కుమార్ గండికోట రాజు, రాములమ్మ, యాదయ్య, ఎండి గఫూర్,.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలుపు మందు వాడకంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

– వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున



**తొగుట ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** వరి పంట సాగు పూర్తి అయ్యాక కలుపు మొక్కల నివారణకు వాడే మందులను ఉపయోగించే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున సూచించారు. శనివారం ఎల్లారెడ్డిపేట్ గ్రామంలో వరి పంట పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున పరిశీలించైన అనంతరం ఆయన మాట్లాడుతూ వరిలో కలుపు మందు వినియోగించే టప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని, పొలంలో రెండు నుంచి మూడు సెంటీమీటర్లు కన్నా ఎక్కువ నీళ్లు ఉండకూడదని, కలుపు మందు వేసిన తర్వాత పొలంలో 48 నుంచి 72 గంటల వరకు నీళ్లు తీయరాదన్నారు. కలుపు ఉధృతి బాగా ఉన్నదని కలుపు మందు మోతాదు పెంచవద్దన్నారు. నాట్లు వేసిన 3 నుండి 5 రోజుల దశలో పలుచగా నీరు పెట్టి ఎకరాకు 500మి.లీ. ప్రెటిలాక్లోర్ లేదా 1లీ. బ్యుటాక్లోర్ 20కి. ఇసుకతో పొలంలో సమానంగా పడేలా వెదజల్లుకోవాలన్నారు. గుళిక రూపంలో అయితే ఎకరాకు 4కి.బెన్సల్ఫ్యూరాన్ మిథైల్, ప్రెటిలాక్లోర్ లేదా పైరజోసల్ఫ్యూరాన్, ప్రెటిలాక్లోర్ గుళికలు వినియోగించాలన్నారు. నాటు వేసిన 20 నుండి 25 రోజుల దశలో వినియోగించి కలుపు మందులకు మూడు నుంచి ఐదు ఆకుల దశలో ఉన్నట్లయితే కలుపు మందులు సమర్థవంతంగా పనిచేస్తాయన్నారు. పొలంలో ఏ రకమైన కలుపు ఉందో అనే గుర్తించిన తర్వాత మాత్రమే వాటికి సంబంధిత మందులు వినియోగించాలన్నారు. గడ్డిజాతి కలుపు నివారణకు ఎకరాకు 300మి.లీ. సైహాలోపాప్ బ్యుటైల్ గాని, 350మి.లీ. ఫెనాక్సీప్రాప్ ఇథైల్, వెడల్పాకు కలుపు నివారణకు ఎకరాకు 1లీ. 2,4 డి ఇథైల్ ఎస్టర్ గాని, 500-600 గ్రా. 2,4 డి. సోడియం సాల్ట్ వంటి అన్ని రకాల మిశ్రమ కలుపు ఉన్నట్లయితే గడ్డిజాతి, వెడల్పాకు కలుపు నివారణకు ఎకరాకు 60గ్రా. పైరజోసల్ఫ్యూరాన్, బిస్పరిబాక్ సోడియం గాని ఎకరాకు 800 మి.లీ. సైహలోపాప్, పెనాక్సులామ్ గాని ఎకరాకు 90 గ్రా. ట్రయోఫమాన్, ఇథాక్సీ సల్ఫ్యూరాన్ మందులు వాడి మిశ్రమ జాతి కలుపుకొని నివారించవచ్చన్నారు. ఏ కలుపు మందు అయినా వంద శాతం కలుపును నివారించదని, కలుపు మందు వాడిన తర్వాత కూడా మిగిలి ఉన్న కలుపుకుని చేతితో తొలగించాలని, అప్పుడే ఆ కలుపు నుంచి వచ్చే విత్తనాలకు కలుపు మందులను తట్టుకొనే సామర్థ్యం పెరుగుతుందన్నారు. దీంతో భవిష్యత్తులో వచ్చే కలుపును నివారించడం కష్టమవుతుందన్నారు. రైతులు ఈ సూచనలను తప్పకుండా గమనించాలని సూచించారు.

### ఎమ్మెల్యే ఎంపీ సహకారంతో
## ఎడో వార్డును అన్ని రంగాల్లో ఆదర్శంగా అభివృద్ధి చేస్తా

మీ ఓటే నా ఆయుధం సాగర్ షేట్కార్

**నారాయణఖేడ్ పిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎ డొ వర్డు ప్రజలు నన్ను ఆదరించి గెలిపిస్తే నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ సహకారంతో ఎడో వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు అభ్యర్థి సాగర్ షేట్కార్ శనివారం ఇంటింటి ప్రచారంలో అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. బి ఆర్ఎస్ పార్టీల మాటల గారడికి నమ్మి మోసపోవద్దని. అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజల ఆదరణ చూస్తే గెలుపు ఖాయమని పిస్తుందన్నారు. ఈ గెలుపు వార్డుల అభివృద్ధి కోసమే నన్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ప్రజల ఆలోచన అభివృద్ధి చేసే పార్టీ కాంగ్రెస్ వైపు ఉండాలన్నారు. అందుకోసమే కాంగ్రెస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, అందరు ఆలోచించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సాగర్ గెలుపు కోసం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ తనయుడు రాకేష్ షేట్కార్, కాంగ్రెస్ సర్పంచులు మాజీ సర్పంచులు పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ యువజన నాయకులు ఇంటింటికి తిరుగుతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగ సాగర్ షేట్కార్ బలిలో ఉన్నారని చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, పార్టీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# 34వ అభ్యర్థి పటేల్ సుప్రీతాను గెలిపిద్దాం

### ఇంటిటి ప్రచారంలో ఓటర్లను అభ్యర్థిస్తున్న పటేల్ సుప్రీత





**తాండూరు ఫిబ్రవరి7 ప్రజా జ్యోతి :** తాండూరు మున్సిపల్ ఎన్నికలలో 34వ వార్డు అభ్యర్థి పటేల్ సుప్రీత కరుణాకర్ ఘన విజయం సాధించడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి, ఉమా శంకర్ లు పేర్కొన్నారు. శనివారం రోజు 34వ పరిధిలోని మర్రిచెట్టు కూడలి నుండి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే తాండూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అనేక నిధులు విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓ టు వేసి పటేల్ సుప్రీతను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలుగురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు ప్రజలు ఉన్నారు.

# తెలంగాణ నాన్ గజిటెడ్ వెటర్నెరియన్ డైరీ ఆవిష్కరణ



**వికారాబాద్, ఫిబ్రవరి07 (ప్రజా జ్యోతి):** తెలంగాణ నాన్ గజిటెడ్ వెటర్నెరియన్ డైరీని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డా. సదానందం బుధవారం అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖలో పారా వెటర్నరీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు సేవలు అందించడంలోనే కాకుండా, శాఖలో నిత్యం నిర్వహించే కార్యక్రమాల్లో వారి సేవలు అభినందనీయమని తెలిపారు. ఇలాంటి డైరీలు ఉద్యోగుల పనితీరును మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని, భవిష్యత్తులోనూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డైరీ ఆవిష్కరణ సందర్భంగా సంఘం నాయకులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సిములు, కార్యదర్శి షేక్ ఇబ్రహీం, సహాధ్యక్షులు సురేందర్ నాయక్, ట్రెజరర్ జహంగీర్ హుస్సేన్, ఉపాధ్యక్షురాలు కనకరాణి, అర్షద్, రహీం, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు తరలిన మహిళాలు

### జెండా ఊపి బస్సును ప్రారంభించిన చెన్గెష్ పూర్ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్



**తాండూరు ఫిబ్రవరి 7ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా పరిగిలో జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభకు తాండూరు మండలం చెన్గెష్ పూర్ గ్రామానికి చెందిన ద్వాక్రా మహిళలు, ఇందిరమ్మ లబ్ధిదారులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు ద్వాక్రా మహిళలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు భారీగా తరలి వెళ్లడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలకు పెద్దపీట వేసే విధంగా ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రతి మహిళ ఆర్థికంగా బలపడడం కోసం వడ్డీ లేని రుణాలతో పాటు అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అందించి గ్రామానికి కూడా ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాస్, వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, హరికృష్ణ, సీనియర్ నాయకులు వై గోవింద్ రాజ్ గౌడ్, ఆర్ వెంకటయ్య, భీమ్ సేన్, మహేష్ గౌడ్, కొత్రిక నరేష్, వడ్ల శ్రీనివాస్, బాపురం రామప్ప, గొట్లపల్లి అనంతప్ప, ద్వాక్రా మహిళ ప్రతినిధులు,వడ్ల సంతోష, గోవిందమ్మ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,తదితరులు ఉన్నారు.

# పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల విద్యా ప్రగతిని మెరుగుపరచడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని, పిల్లల చదువుపై తల్లిదండ్రులు నిరంతరం శ్రద్ధ వహించాలని మజీద్‌పూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మజీద్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తల్లిదండ్రుల సమావేశాలు ఉపాధ్యాయులు – తల్లిదండ్రుల మధ్య వారధిగా పనిచేస్తాయని, విద్యార్థుల చదువు, ప్రవర్తన, అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన కల్పిస్తాయని తెలిపారు. పిల్లలు చదువుల్లో రాణించాలంటే పాఠశాల బోధనతో పాటు ఇంటి వాతావరణం కూడా అనుకూలంగా ఉండాలన్నారు. పిల్లలు ఎలా చదువుతున్నారు, వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా, ఉపాధ్యాయులు బోధన సక్రమంగా చేస్తున్నారా అనే విషయాలు తెలుసుకోవాలంటే ప్రతి తల్లిదండ్రి తప్పనిసరిగా ఇలాంటి సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు వివరించి, చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులు సలహాలు ఇచ్చారు. పిల్లల భవిష్యత్ విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయభాస్కర్‌రెడ్డి, మహేష్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వికారాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్‌కు ఓటు వేయాలి

### ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపు





**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థుల విజయానికి మద్దతుగా వికారాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం గంగారాం ప్రాంతంలో రోడ్‌షో నిర్వహించి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం 9, 16, 17, 27 వార్డుల పరిధిలో జరిగింది. రోడ్‌షోతో పాటు నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గడ్డం అనన్య, వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అభివృద్ధికి వంద కొట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ, గత రెండేళ్లలో వికారాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం వంద కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించాను. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ముఖ్యమంత్రిగా శ్రీ రేవంత్ రెడ్డి ఉన్నారు. నేను రాష్ట్ర స్థాయిలో స్పీకర్ హోదాలో ఉన్నాను. నా కూతురు గడ్డం అనన్య మున్సిపల్ చైర్మన్‌గా, మీ వార్డు కౌన్సిలర్ కూడా కాంగ్రెస్ పార్టీ నుంచే ఉంటే మీ కాలనీల అభివృద్ధి వేగంగా జరుగుతుంది" అని తెలిపారు. వేరే పార్టీలకు ఓటు వేస్తే అది వృథా అవుతుందని, వికారాబాద్ పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్ అభ్యర్థులు గెలిస్తేనే అనన్య చైర్మన్ అవుతారని, తన బిడ్డపై ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరారు.

**ప్రజాసేవే లక్ష్యం – గడ్డం అనన్య :** అనంతరం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గడ్డం అనన్య మాట్లాడుతూ తను రాజకీయాల్లోకి వచ్చిందే ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో. మనమంతా ఒక కుటుంబం" అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సమయంలో ప్రజల కష్టాలు, బాధలను దగ్గర నుంచి చూసానని, వాటిని పరిష్కరించాలనే సంకల్పంతో మున్సిపల్ చైర్మన్‌గా ముందుకు వస్తున్నానని తెలిపారు. ప్రతి సమస్యపై పూర్తి అవగాహన ఉందని, అన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. తన తండ్రి, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ మరియు స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ గారి సహకారంతో వికారాబాద్ పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చుతానని అనన్య స్పష్టం చేశారు. 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రాకేష్ హిరాకర్ మాట్లాడుతూ.. తాను ఉన్నత చదువులు అభ్యసించినా వికారాబాద్ ప్రజల సేవ చేయాలనే ఉద్దేశంతో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నానని అన్నారు. వికారాబాద్ అభివృద్ధిపై తనకు చిన్నతనం నుంచి అవగాహన ఉందని అధికార పార్టీ సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్

## ఎన్నికల ఇంటింటి ప్రచారంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్







**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 07.(ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే, కార్పొరేషన్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ శ్రీగణేష్ శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.కార్పొరేషన్ పరిధిలోని 20, 49, 52 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గంగారపు వెంకటేష్, జగన్ మోహన్ రావు, స్రవంతి కిషోర్ లకు మద్దతుగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిధులతో మూడు వార్డుల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం






**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 07.(ప్రజా జ్యోతి) :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని మూడవ వార్డు బాలంరాయి ఈద్గ అంబేద్కర్ నగర్, ఒకటవ వార్డు ఆకాష్ నగర్, సంచార పురి కాలనీల్లో ఎమ్మెల్యే నిధులతో కమ్యూనిటీ హాల్స్ నిర్మించనున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు.శనివారం బాలంరాయి ఈద్గ అంబేద్కర్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని స్థానికులతో పాటు కాంట్రాక్టర్‌తో కలిసి జంపన ప్రతాప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్గ అంబేద్కర్ నగర్‌లో వెయ్యి గజాల విస్తీర్ణంలో జీ ప్లస్ ఫస్ట్ ఫ్లోర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.అలాగే శిథిలావస్థలో ఉన్న సమీపంలోని సామూహిక మరుగుదొడ్లను తొలగించాలని కంటోన్మెంట్ బోర్డు అధికారులకు తెలియజేశామని చెప్పారు. మూడు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులు త్వరలోనే ఎమ్మెల్యే నిధులతో ప్రారంభం అవుతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చంటి, ఇటుక గోపి, సంతోష్, ఇల్లందుల సతీష్, చిన్నరాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నాయకుడిగా కాదు ప్రజా సేవకుడిగా పనిచేస్తా

### – ప్రజాసేవలో ఉండే ఆత్మ సంతృప్తి మరెందులోనూ దొరకదు – హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి) :** నాయకుడిగా కాకుండా ప్రజా సేవకుడిగా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ఎన్ని కోట్లు ఖర్చుపెట్టిన దొరకని ఆత్మసంతృప్తి ఉంటుందన్నారు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.శనివారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని తిరుమల కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు హయత్ నగర్ లోని ఆయన నివాసానికి వచ్చి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యులు కాలనీ సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. నాయకుడిగా కాకుండా సేవకుడిగా ప్రజా సమస్యలపై పోరాడుతానన్నారు. ఎన్ని కోట్లు ఖర్చుపెట్టిన దక్కని ఆత్మసంతృప్తి ప్రజాసేవలో పొందవచ్చునని తాను గ్రహించానన్నారు.అనంతరం తిరుమల కాలనీ నూతన అధ్యక్షుడు పర్వతం శ్రీనివాస చారి మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా డివిజన్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. భవిష్యత్తులోనూ ఆయన తన సేవలను హయత్ నగర్ డివిజన్ ప్రజలకు ఇలాగే అందించాలని అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. డివిజన్‌లో ఎక్కడ ఏ సమస్య తలెత్తిన అన్నా అంటే నేనున్నానంటూ వెంటనే స్పందిస్తూ సమస్యలను పరిష్కరించడంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముందు వరుసలో ఉంటారన్నారు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే మనస్తత్వం ఆయన ప్రత్యేకత అన్నారు.డివిజన్ పరిధిలోని కాలనీవాసులు ఏ సమస్యతో ఇంటికి వెళ్లిన ఆయన ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయన్నారు.చెప్పిన సమస్యలను శ్రద్ధగా ఆలకించడం వారిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపడం ఆయనకే చెల్లిందన్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లారెడ్డి, జనరల్ సెక్రెటరీ మాధగోని రమేష్ గౌడ్, చీఫ్ అడ్వైజర్ జేజేరెడ్డి, కోలా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు వీరస్వామి, దేవోజి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరభద్రారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, యాదగిరి, కోశాధికారి పుల్లారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సేవకురాలిగా.. పనిచేస్తా గెలిపించండి





**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూకన్నగారి స్వాతి శ్రీకాంత్ రెడ్డి**

**చేవెళ్ల ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి) :** మునిసిపల్ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తే సేవకురాలిగా పనిచేస్తానని 12 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జూకన్నగారి స్వాతి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం 12 వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు చేపడుతోందన్నారు. ఉచిత బస్సు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, వంటగ్యాస్ పై సబ్సిడీ, ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి పేదింటి అభివృద్ధికి చేయూతగా ఉంటోందన్నారు. మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి నన్ను కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేయించుకుని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని జూకన్న గారి స్వాతి శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ పార్టీలో చేరిన 10వ వార్డు నాయకుడు వడ్డే శ్రీనివాస్





**వికారాబాద్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 10వ వార్డు గిరిగేట్ పల్లి నాయకుడు వడ్డే శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వడ్డే శ్రీనివాస్ మాట్లాడుతూ..10వ వార్డు అభివృద్ధి చెందాలంటే అధికా రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో ఉండటమే సాధ్యమని నమ్మకం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరిం చాలంటే ప్రభుత్వం తో సమన్వయం అవసరమని, అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజలకు మరింత దగ్గరగా ఉండి సేవ చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# స్వతంత్ర అభ్యర్థి భశరత్ అలీ గెలుపు ఖాయం

### కుర్చీ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విస్తృత ప్రచారం



**తాండూరు ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి :** తాండూరు మున్సిపాలిటీ పాత తాండూర్ పరిధిలోకి వచ్చే 15 వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్న సయ్యద్ భశరత్ అలీ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులు తనకు కేటాయించిన కుర్చీ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఇదివరకు ప్రాతినిధ్యం వహించిన నాయకులు ఎన్నికల సమయంలో చెప్పే మాటలు వేరు అధికారం చేతపట్టాక వేరు అంటూ విమర్శించారు. గతంలో అన్ని వర్గాల ప్రజను మోసం చేశారని గుర్తు చేశారు. ఈనెల 11న జరిగే ఎన్నికలలో 15వ వార్డు ప్రజలు అందరూ కూడా కుర్చీ గుర్తుకు ఓ టు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

# కాలనీల అభివృద్ధి కోసం సాయప్పను గెలిపించాలి

### – కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### – రాజీవ్, ఇందిరమ్మ కాలనీలలో ఎమ్మెల్యే పర్యటన



**తాండూరు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :**

తాండూరు మున్సిపల్ పరిధిలోని 08వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తలారి సాయప్పకు మద్దతుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం రోజు తాండూరు పట్టణ శివారులోని ఇందిరమ్మ, రాజీవ్ గృహకల్ప కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తలారి సాయప్పకు మద్దతుగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. ప్రభుత్వం ద్వారా అందవలసిన సంక్షేమ పథకాలతో పాటు కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామ న్నారు. ఇతర పార్టీలు చెప్పే మాయమాటలకు తల వంచవద్దని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండే సాయప్పను గెలిపించడం కోసం మీరంతా కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. ఈనెల 11న జరిగే ఎన్నికలలో మీ ఓటు హక్కును వినియోగించుకోవడంలో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని చెప్పారు. అందులో భాగంగానే అనేక అభివృద్ధి పనులు చేయడం కోసం నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధార సింగ్,అబ్దుల్ రావుఫ్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



# ప్రజారోగ్య సేవలను మరింత మెరుగుపరచాలి

ప్రభుత్వాసుపత్రిలో డెలివరీలపై అవగాహన కల్పించాలి
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి) ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజా ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వివిధ సామాజిక ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమకూర్చిన అధునాతన పరికరాలను ఉపయోగిస్తూ రోగులకు మరింత విస్తృత సేవ అందించాలని అన్నారు. ఆస్పత్రుల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత మందుల వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గైనకాలజీ, పిల్లల వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో గర్భిణీలు,




శిశువులకు సేవలు అందించాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. శుక్రవారం సభలకు వైద్యాధికారులు హాజరై ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు లభించే ఉచిత పరీక్షలు, మందులు, చికిత్స పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా ప్రభుత్వాసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచవచ్చని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆస్పత్రులకు అత్యవసరంగా కావలసిన ఇతర పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో రోగుల అటెండర్లు కూర్చునేందుకు బెంచీలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వయసును బట్టి చిన్నారులకు, శిశువులకు ఇవ్వాల్సిన అన్ని రకాల టీకాలను సమయం ప్రకారం ఇవ్వాలని ఆదేశించారు. టీకాల సమయం విషయంలో తల్లిదండ్రులను అప్రమత్తం తెలిపారు. ఇమ్యునైజేషన్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీబీ పరీక్షల సంఖ్య పెంచి జబ్బు ఉన్న వారిని గుర్తించాలని, మందులు అందజేయాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జి.జి.హెచ్ ఆర్.ఎం.ఓ నవీన ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

చొప్పదండి, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి): చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై శనివారం చొప్పదండి క్యాంప్ కార్యాలయంలో అనేకమంది కాంగ్రెస్ లో చేరారు. మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు గసికంటి సోనియా కుమార్ (4వ వార్డ్ సభ్యురాలు) , గ్రామశాఖ మహిళ అధ్యక్షురాలు కవిత, 12వ వార్డ్ సభ్యులు అవుల శ్రీనివాస్, మావురాల ఎల్లమ్మ సాంగ్ ఫేమ్ ఉద్యమ కవి గాయకులు గసికంటి కుమార్,నాయకులు డి. రాజయ్య, కె. అనిల్, కె .మహేష్, బి. సురేష్, కె. ప్రభాకర్, కె .లక్ష్మణ్, డి.అంజయ్య, జి.అంజయ్య, డి.శేఖర్, బి.మహేష్, మాణిక్యం, అనిల్ కుమార్, కుమారస్వామితో పాటు దాదాపు 50మంది నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. శాసనసభ్యులు, జిల్లా



కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ సముచిత గౌరవం దక్కుతుందని, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, ఉపసర్పంచ్ కళ్యం రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఈర్ల స్వామి, వార్డు సభ్యులు ఈర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మగ వ్యక్తి శవం.



వేములవాడ, ఫిబ్రవరి, 7: ప్రజాజ్యోతి. వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామ బస్టాండ్ వద్ద 50–55 సంవత్సరాల వయసు కలిగిన ఒక మగ వ్యక్తి చనిపోయి వున్నాడు. ఇట్టి వ్యక్తి గత 3 రోజుల నుండి మర్రిపల్లి బస్టాండ్ వద్ద వుంటూ చెత్త కాగితాలు ఎరుకుంటూ, మేడలో రుద్రాక్ష, ఇతర మాలలు ధరించి, మతిస్థిమితం సరిగా లేకుండా ఉంటున్నాడు ఈ రోజు ఉదయం 11:30 గంటల సమయం లో బస్టాండ్ ముందు మూర్ఛ వచ్చి పడి వెంటనే చనిపోయాడు అని స్థానికులు తెలిపారు.
ఈ వ్యక్తి శవం వేములవాడ ఏరియా ఆసుపత్రి నందు భద్రపరచటం జరిగింది మీరు లేదా మీ పరిచయ వ్యక్తులు గుర్తిస్తే వేములవాడ రూరల్ పోలీస్ వారికి సమాచారం అందించగలరు.

# కరీంనగర్ రూరల్ పోలీసుల సాంకేతిక నైపుణ్యం ఫలితం




కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 07,ప్రజాజ్యోతి: కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు సంవత్సరాల క్రితం మిస్సింగ్ అయిన పస్తం సురేష్(32) అనే వ్యక్తిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో పోలీసులు గుర్తించారు.అప్పట్లో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,నిరంతరంగా దర్యాప్తు కొనసాగించారు.తాజాగా సాంకేతిక ఆధారాలు,డేటా విశ్లేషణ ద్వారా ఆ వ్యక్తి నేపాల్ దేశంలోని కాఠ్మండు ప్రాంతాలలో నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించి,అతని ఆచూకీని నిర్ధారించారు.అనంతరం సంబంధిత వ్యక్తిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు శనివారం అప్పగించినట్లు కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కేసు పరిష్కారానికి సహకరించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మిస్సింగ్ కేసులను త్వరితగతిన ఛేదించడంలో కరీంనగర్ రూరల్ పోలీసులు సమర్థంగా పనిచేశారని పేర్కొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధిలో బండి సంజయ్ కీలక పాత్ర

రెండున్నరేళ్లలో ఎమ్మెల్యేగా గంగుల ఏం చేశారు?

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి) కరీంనగర్ అభివృద్ధిలోకేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక పాత్ర పోషించారని,రెండున్నరేళ్లలో ఎమ్మెల్యేగా గంగులకమలాకర్ ఏం చేశారని మాజీ మేయర్ సునీల్ రావు ప్రశ్నించారు. శనివారం ఓ ప్రైవేట్ హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధిలో తన బాధ్యతను పూర్తిగా నెరవేర్చానని మాజీ మేయర్ సునీల్ రావు స్పష్టం చేశారు. నగరాభివృద్ధికి తాను బాధ్యత వహించానని, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక కీలక పనులు ముందుకు వెళ్లాయని తెలిపారు.కరీంనగర్ అభివృద్ధికి తొలి దశలోనే 196 కోట్ల రూపాయల నిధులు బండి సంజయ్ నేతృత్వంలో విడుదలయ్యాయని సునీల్ రావు గుర్తు చేశారు. ఆ నిధులతోనే నగరంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ పనులు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయి ఈ రోజు కరీంనగర్‌లో అభివృద్ధి పనులు ప్రజలకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయని అన్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద రోడ్ల నిర్మాణానికి 856 కోట్ల రూపాయలు కేటాయించారని, వాటిలో చాలా పనులు ఇప్పటికే పూర్తయ్యాయని వివరించారు. రెండున్నర సంవత్సరాల పాటు గంగుల కమలాకర్ అభివృద్ధి పనులను పెండింగ్‌లో ఉంచారని అన్నారు. రెండున్నర సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా ఉన్న గంగుల కమలాకర్ కరీంనగర్‌కు ఏం తీసుకొచ్చారని ప్రశ్నించారు.కరీంనగర్ అభివృద్ధిలో బండి సంజయ్ కీలక పాత్ర పోషించారని, ఆయన చేసిన పనులను చెప్పుకునే పూర్తి హక్కు ఉందని సునీల్ రావు వ్యాఖ్యానించారు.రైల్వే అభివృద్ధి పనులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఫ్లైఓవర్ బ్రిడ్జ్‌కు నిధుల మంజూరు వంటి కీలక అంశాలు బండి సంజయ్ కృషి ఫలితమేనన్నారు.స్మార్ట్ సిటీకి 429 కోట్లు కేంద్రం నుంచిస్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం 429 కోట్ల రూపాయలు నేరుగా మంజూరు చేసిందని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణలో జాప్యం చేయడం వల్లే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పనులు ఆలస్యమయ్యాయని ఆరోపించారు.రాబోయే రోజుల్లో కరీంనగర్‌కు నిధులు రావాలంటే అది బండి సంజయ్ ద్వారానే సాధ్యమని, అందుకే ప్రజలు బీజేపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని సునీల్ రావు ధీమా వ్యక్తం చేశారు.



# ట్రిపుల్ తలాఖ్ రద్దుపై ఓవైసీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ స్పష్టత ఇవ్వాలి:

- ముస్లిం మహిళలకు భరోసా కల్పించిన పార్టీ బీజేపీ
- కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 7( ప్రజాజ్యోతి) ట్రిపుల్ తలాఖ్ రద్దువల్ల ముస్లిం మహిళలకు మేలు జరిగిందా? లేదా? అనే విషయంపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సమాధానం చెప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ట్రిపుల్ తలాఖ్ రద్దుకు ఎంఐఎం అనుకూలమా? వ్యతిరేకమా? చెప్పే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు. ఇదే అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా తమ వైఖరిని స్పష్టం చేయాలని కోరారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ బుట్టి రాజారాం కాలనీలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో బండి సంజయ్ మాట్లాడారు. ట్రిపుల్ తలాఖ్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు భరోసా కల్పించిన పార్టీ బీజేపీనేనని అన్నారు. ముస్లిం మహిళల సమస్యలపై ఓవైసీ ఎన్నడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. ట్రిపుల్ తలాఖ్ రద్దును వ్యతిరేకిస్తున్న పార్టీలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగరంలోని 25, 26, 27 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు కటకం లోకేశ్, డాక్టర్ పుల్లెల పవన్, చాడ ఆనంద్ సతీమణి తంబాల నవ్యశ్రీలను గెలిపించాలని కోరారు.
స్మార్ట్ సిటీ నిధులతో ఆదర్శనగర్ నుంచి కోర్టు చౌరస్తా వరకు ప్రధాన రోడ్డు, తేజ స్కూల్ రోడ్డు, సుభాష్ నగర్–సీతారాంపూర్ ప్రాంతాల్లో పలు రోడ్లు నిర్మించామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి వర్షాకాలంలో నీరు నిలవకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. 26వ డివిజన్‌లో అంతర్గత రోడ్లు, సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలను కోటి రూపాయలతో మోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, టెన్త్ విద్యార్థులకు సైకిళ్లు, పరీక్ష ఫీజుల చెల్లింపులు చేపట్టామని పేర్కొన్నారు. 25వ డివిజన్‌లో అభివృద్ధి కనిపించడంలేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఒక్కటేనని విమర్శించారు. బీజేపీ మేయర్ గెలిస్తే నెల రోజుల్లో సమస్యల పరిష్కారానికి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే పన్నుల భారంతో ప్రజలను ఇబ్బంది పెడతారని ఆరోపించారు. బీజేపీ అభ్యర్థులు గుణవంతులని, పార్టీ కోసం త్యాగాలు చేసిన వారేనని పేర్కొన్న బండి సంజయ్, బీజేపీని గెలిపించి మేయర్ పీఠం అప్పగిస్తే డివిజన్ల రూపురేఖలు మార్చుతానని హామీ ఇచ్చారు.





# రాచర్ల బొప్పాపూర్ నుంచి వేములవాడ వరకు మహా పాదయాత్ర

35 కిలోమీటర్లు నడిచిన శివ భక్తులు.....
పాదయాత్ర నిర్వహించిన సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి. ....

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 7( ప్రజాజ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని శ్రీ శివ కేశవ ఆలయం నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధానం లోనికి భీమన్న ఆలయం వరకు శనివారం ఉదయం 6 గంటల నుంచి భక్తిశ్రద్ధలతో శివ భక్తులు మహాపాదయాత్రను నిర్వహించారు. బొప్పాపూర్ లోని శివకేశవాలయం భక్తమండలి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఒక్కరోజు పాదయాత్ర దాదాపు 35 కిలోమీటర్ల మేరకు కొనసాగింది. బొప్పాపూర్ గ్రామంలో నుంచి ప్రారంభమైన పాదయాత్ర గొల్లపెల్లి, ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్ ,పెద్దూరు, సిరిసిల్ల ,అగ్రహారం ,గుండా వేములవాడకు చేరుకుంది. ఈ మహా పాదయాత్రలో చిన్న పిల్లలనుంచి పెద్దలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో దాదాపు 160 మంది భక్తులు పాల్గొన్నట్టు. శివనామస్మరణతో అడుగులు వేశారు. మహా పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు. దాతలు, మధ్యాహ్న భోజనము, అల్పాహారము వగల శ్రీనివాస్ ,వంగల వసంతం ,బాపురెడ్డి పండ్ల పంపిణీచేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచి ఇల్లెందుల గీతాంజలి చెస్ డైరెక్టర్ కృష్ణ హరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు వంగల వసంతం, ధర్మయ్య తదితరాలు రెడ్డి సంఘం, శివభక్త సంఘం సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ పాదయాత్రతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ గ్రామీణ



ప్రాంతాల్లో సామూహిక భక్తి కార్యక్రమంగా అభివర్ణించారు .

# కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరెయ్యాలి

కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణను ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు
ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ అభివృద్ధి ఎలా చేస్తుంది?

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి) కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు ప్రజలను కోరారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ వెలిచాల రాజేందర్ రావుతో కలిసి రాంనగర్, టెలిఫోన్ క్వార్టర్స్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని ఆరోపించారు. సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు బంగారం, వెండి అందుబాటులో లేకుండా చేసినది కేంద్ర ప్రభుత్వం కాదా అంటూ బండి సంజయ్‌ను ప్రశ్నించారు. బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటడానికి కారణం ఎవరో ప్రజలకు చెప్పాలన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు గత రెండేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో వివరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాలను కూడా చేయలేక పక్కదారి పట్టించడం సరికాదన్నారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ప్రజలకు అవసరమైన పనులన్నీ చేస్తుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ అభివృద్ధి ఎలా చేస్తుందని ప్రశ్నించిన శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీగా అన్ని వర్గాలను గౌరవిస్తుందని తెలిపారు. హిందూ పండుగలైన బోనాలు, బతుకమ్మతో పాటు సమ్మక్క–సారలమ్మ జాతరలో ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను ప్రజలే చూశారన్నారు. దేవాలయాల సమస్యలు, సిబ్బంది సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరిస్తోందని చెప్పారు. ప్రజలకు పనులు చేసేది ప్రజా ప్రభుత్వమే ప్రజలకు నిజంగా పనులు చేసేది ప్రజా ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలతో ప్రజలకు ఏ పని కాదని, కార్పోరేషన్ ఎన్నికల్లో ఆ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు,పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రజల పాల్గొనడం ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు, ఆయా డివిజన్ల ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అంతర్జాతీయ తపాలా లేఖ రచనా పోటీలకు ఆహ్వానం

జమ్మికుంట, ఫిబ్రవరి07( ప్రజాజ్యోతి ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 9 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు అంతర్జాతీయ తపాలా లేఖ రచనా పోటీలను నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట పోస్ట్‌మాస్టర్ ఉకంటి మహేందర్ తెలిపారు.. "సాంకేతిక ప్రపంచంలో మానవ సంబంధాలు ఎందుకు?" అనే అంశాన్ని ఎంపిక చేశారు. ఈ అంశంపై స్నేహితుడికి లేఖ రాయాల్సి ఉంటుంది. పోటీలు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో నిర్వహించబడతాయని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా



రూ.25,000/–, రూ.10,000/–, రూ.5,000/–, జాతీయ స్థాయిలో విజేతలకు రూ.50,000/–, రూ.25,000/–, రూ.10,000/– నగదు బహుమతులు అందజేస్తారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఎంపికైన వారికి పతకాలు, సర్టిఫికెట్‌తో పాటు స్విట్జర్లాండ్‌లోని బెర్న్ నగరంలో ఉన్న యూపీయూ ప్రధాన కార్యాలయానికి వెళ్లే అవకాశం కల్పిస్తారని పేర్కొన్నారు.. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ విద్యాసంస్థ ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల చివరి తేది మార్చి10 కాగా పరీక్ష తేది20మార్చి నిర్వహిస్తారని వెల్లడించారు. పూర్తి వివరాలకు సమీప తపాలా కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# కౌన్సిలర్ గా కల్వన రమేష్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.

అభివృద్ధి నన్ను అడగండి.
ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.

కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి 8వ వార్డు కౌన్సిలర్ గా కల్వన రమేష్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధి ఏంటో నన్ను అడగాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ప్రజలకు శనివారం రోజునసూచించారు.



పెద్దపల్లి పట్టణంలో ఆయన గెలుపు కొరకు రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. కాల్వ శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా జన వీణ సదయ్య.సర్పంచ్ మేకల జనార్దన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

వేములవాడ, ఫిబ్రవరి, 7: ప్రజాజ్యోతి. వేములవాడ నియోజకవర్గం లోని చందుర్తిమండలం,సనుగుల ప్రాథమిక పాఠశాల లో ఇటీవల పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలోగెలుపొందినవిద్యార్థులకుఆదర్శయూత్,దాతలసహకారంతో వారి ఆద్వర్యంలో పిల్లలకు బహుమతులు అందించారు.. ఇందులో సనుగుల గ్రామసర్పంచ్ బొడిగె.లావణ్యఅనిల్,గౌడ్,గెలుపొందినవిద్యార్థులకుబహుమతులు అందించారు





ఈసందర్భంగాప్రధానోపాధ్యాయులుముఖేష్.కటుకూరి,మాట్లాడుతూ ఆటలు శారీరక ధారుడ్యాన్ని మానసికఉల్లాసాన్ని,క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించేలా ఉండాలని, గెలుపు ఓటములనుసమానంగాతీసుకునేలా బహుమతులు పొందటం కోసమే ఆటలు ఆడటం కాకుండా స్నేహ భావాన్నిజాతీయసమైక్యత భావాన్ని పొందేలా ఉంటుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శెనిగరపు స్వామి ఆదర్శ యూత్ ప్రెసిడెంట్ యాస సుదర్శన్ ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు.శ్రీనివాస్,నాతరి.నాగమణి, చింతల హరిష్మ, ఎగోళం మాదవి,యాస.నవ్యలుపాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 07,ప్రజాజ్యోతి: ఈ నెల11న మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ఆయా మున్సిపాలిటీ ప్రాంతాలలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని ఎక్సైజ్ పోలీసులు శనివారం ఆదేశాలు జారీ చేశారు.ఈ నెల11న జరిగే ఎన్నికలకు ఫిబ్రవరి 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి ఫిబ్రవరి 11 న ఎన్నికలు ముగిసే వరకు మద్యం విక్రయాలను నిలిపివేయాలని,అదేవిదంగా 13 న జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్,హుజురాబాద్ మున్సిపాలిటీ,జమ్మికుంట మున్సిపాలిటీ, చొప్పదండి మున్సిపాలిటీ పైన తెలిపిన మున్సిపల్ ఏరియాలలో ఉన్న మద్యం రిటైల్ దుకాణాలు,బార్ అండ్ రెస్టారెంట్లు,కల్లు దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు.



# మిస్ట్ కళాశాల విద్యార్థినికి బంగారు పతకం




**సత్తుపల్లి ఫిబ్రవరి07(ప్రజా జ్యోతి)** జేఎన్టీయూ హైదరాబాద్ నుంచి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో బంగారు పతకం సాధించిన మిస్టు కళాశాల విద్యార్థిని స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో విద్యనభ్యసించిన గండపునేని. జె. ఎస్. శ్రావ్య శ్రీ హాల్ టికెట్ నెంబర్(21సి 61ఏ0207)జేఎన్టీయూ హైదరాబాద్ నుంచి బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ గా గుర్తింపు పొంది గోల్డ్ మెడల్ సాధించటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ చలసాని. హరికృష్ణ తెలియజేశారు. శనివారం నాడు జేఎన్టీయూ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ చేతులు మీదుగా యూనివర్సిటీ 14వ స్నాతకోత్సవం లో గోల్డ్ మెడల్ తో పాటు కె.వి రంగారెడ్డి మెమోరియల్ గోల్డ్ మెడల్ కూడా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ,గతంలో జేఎన్టీయూ హైదరాబాద్ నుండి తమ కళాశాల విద్యార్థులు సివిల్ ఇంజనీరింగ్,మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించటం జరిగింది. ప్రస్తుతం మూడోసారి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ తమ కళాశాల విద్యార్థిని సాధించటం చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థిని నీ కళాశాల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని. సాంబశివరావు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి రామచంద్ర రావు , ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగపు అధిపతి డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు బోధ నేతర సిబ్బంది అభినందించారు.

# ప్రాణాలకు విలువ లేదా..

– మేము చేసిన తప్పేమిటి సారూ..

– తహశీల్దార్ వద్ద గోడు వెలుబుచ్చిన బాధిత రైతులు





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి:** ప్రజలు, పశువుల ప్రాణాలకు విలువ లేకుండా పోతుందని...బాధిత రైతులు అధికారుల ఎదుట వాపోయారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం లో స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వలన పరిసర ప్రాంతాలలో ఉన్న వివిధ పంటలు దెబ్బతింటున్నాయని... బాధిత రైతులు ఇటీవల గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి నివేదికను అందించాలని జిల్లా కలెక్టర్ స్థానిక తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ను ఆదేశించాంచారు. ఈ మేరకు శనివారం క్షేత్ర స్థాయిలో మిర్చి తోటలను పరిశీలించారు. రైతుల నుంచి సమస్యను అడిగి తెలుసుకునానరు. ఈ సందర్భంగా రైతులు వారి గోడు ను వినిపించారు. ఫ్యాక్టరీ వలన వచ్చే పొగ, దుమ్ము, కాలుష్యం వలన పంటలు దెబ్బతింటున్నాయని... భూసారం తగ్గి పంటలు దిగుబడి తగ్గుతుందని వాపోయారు. పరిసర ప్రాంతాలలో మంచినీటి కుంటలు అంతా రంగు మారిన నీటిని తాగిన పశువులు, ప్రజలు అనారోగ్యం పాలవుతున్నామని అగ్రహం వ్యక్తం చేశారు. పశువులు, ప్రజలు ప్రాణాలకు విలువ లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. మేము ఏ తప్పు చేశాం సారూ...మాకు ఎందుకు ఇంత నష్టం...మీరే ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు, జీపీవో షేక్ జానిమియా, బాధిత రైతులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలను

# ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి







**సత్తుపల్లి ఫిబ్రవరి07(ప్రజా జ్యోతి)** సీఎం కప్ నియోజకవర్గ క్రీడా పోటీలను గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లాంఛనంగా ప్రారంభించి నారు. గంగారం అభివృద్ధి ప్రదాత,మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు పోటీలను ప్రారంభించి తిలకించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి యువత లోగల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే క్రీడా పోటీలను పెట్టారని, దీని ద్వారా వారు ఉన్నత స్థితికి చేరుకోవచ్చని ప్రపంచ ఛాంపియన్ గా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందని,ఇలాంటి అవకాశాలను యువత వినియోగించుకోవడం అదృష్టమని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను దాసరి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వరరావు, సర్పంచ్ కాకర్ల రేవతి, ఉప సర్పంచ్ బెజవాడ రాధ మండల కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు మధుబాబు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పెండేల రాజు గెలుపు కోసం ముమ్మర ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెండెల రాజు గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పెండేల రాజు ను ఆదరించి ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని, ఇతర పార్టీలను ప్రజలు ఆదరించవద్దని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడిశెట్టి రాజు, బాబా, జేమ్స్ విక్కీ, వాజీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ - 2843

# యూనియన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమం

– పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత – మొక్కలు నాటిన టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 ప్రెస్ క్లబ్ బృందం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యత అని, వనజీవి రామయ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ - 2843 యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని అర్బన్ పార్క్ (వేలుగుమట్ల)లో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్2843 ప్రెస్ క్లబ్ అధ్యక్షతన ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథుల రాక - వన ప్రేమికుల సందడి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫారెస్ట్ అధికారులు సిబ్బంది. యూనియన్ బాధ్యులు సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అరవపల్లి నాగేష్ ముఖ్య ఆహ్వానం పలికారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరం మొక్కలనికొనియాడారు. ప్రాణవాయువు మొక్కలు కేవలం ఆక్సిజన్ ఇవ్వడమే కాకుండా, భూతాపాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షిస్తాయని తెలిపారు. వర్షాలు అడవులు,చెట్లు సమృద్ధిగా ఉంటేనే సరైన సమయంలో వర్షాలు కురుస్తాయని, తద్వారా వ్యవసాయం బాగుంటుందని గుర్తుచేశారు. వనజీవి స్ఫూర్తి: పద్మశ్రీ అవార్డు గ్రహీత, కోటి మొక్కల ప్రదాత వనజీవి రామయ్య గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టానని ఆయన వివరించారు. ప్రభుత్వానికి విన్నపం: మున్సిపల్ అధికారులు భవన నిర్మాణాలకు ప్లానింగ్ ఇచ్చే సమయంలో,కనీసం ఒకటి లేదా రెండు గజాల స్థలాన్ని మొక్కల కోసం కేటాయించాలనే నిబంధన పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమన్నారు. ఎన్నో ఏళ్లుగా నడుస్తున్న పెద్ద పెద్ద యూనియన్ నాయకులు కూడా చేయని ఆలోచనను శ్రీనివాస్ చేసి చూపించారని, సామాజిక బాధ్యత గల విలేకరిగా ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ప్రాముఖ్యతను వివరించిన ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ,వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చే క్రమంలో ఇంజనీర్లు, ప్లానర్లు ప్లాట్లు చేసేటప్పుడు చెట్లను నరికివేయడం రోడ్డు విస్తరణ పనులు చేసినప్పుడు కూడా చెట్లను తొలగించడం బాధాకరమని, ఆ స్థానంలో తిరిగి మొక్కలు నాటేలా ప్లానింగ్ ఉండాలని సూచించారు. ప్రతి మనిషి తమ ఇంట్లో జరిగే పుట్టినరోజులు, పెళ్లిళ్లు వంటి శుభకార్యాల సందర్భంగా ఒక మొక్క నాటే సంప్రదాయాన్ని మొదలుపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన జిల్లా నాయకులకు, తోటి విలేకరులకు, సహకరించిన అధికారులకు అంతోటి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొని, తాము నాటిన మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో వివాహ దినోత్సవ సందర్భంగా యూనియన్ నాయకులు విలేకరులు కమిటీ సభ్యుల మధ్య కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజే హెచ్ 2843 జిల్లా కోశాధికారి ఆరోపణ నగేష్ ఖమ్మం జిల్లా మీడియా ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్ టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు వెలుగోటి వెంకట్ నగర అధ్యక్షులు గంటల కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు రాకేష్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి మల్లెల శిల్ప, పట్టణ సహాయ కార్యదర్శి చెన్నం శెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ పోయెలబోయిన శ్రీను, కొండ శ్రీనివాస్, షేక్ మీరా, సునీత, తేళ్ల శ్రీనివాసరావు, పాగ యోనా తదితరులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్బిఐటిలో డెమోక్రటైజింగ్ ఏఐ రిసోర్సెస్ పై వర్క్ షాప్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భారతదేశంలో కృత్రిమ మేధస్సు (ఎ ఐ) వేగంగా అభివృద్ధి చెందుతోందని, విద్యార్థులు ఏఐ సాధనాలపై అవగాహన కలిగి ఉండి వాటిని సమాజ అవసరాలకు ఉపయోగించుకోవాలని కరస్పాండెంట్ డా. ధాత్రి సూచించారు. స్వర్ణ భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో జరిగిన ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన "డెమోక్రటైజింగ్ ఏఐ రిసోర్సెస్" వర్క్ షాప్ లో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కళాశాల ఇన్నోవేషన్ సెంటర్ ద్వారా అత్యాధునిక సదుపాయాలు మరియు డాక్టరేట్ అర్హత కలిగిన అధ్యాపకుల మార్గదర్శకత్వంతో ఉత్తమ వేదికను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన టెక్నోక్రాట్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం త్వరలో ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ( ఐఐసి ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇండియా ఏఐ ప్రీ-సమ్మిట్ 2026 కు ముందస్తు కార్యక్రమాల భాగంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజ్ కుమార్ మాట్లాడుతూ, సాధారణ విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్డేట్ అవ్వాలని కళాశాల ప్రోత్సహిస్తోందని తెలిపారు. డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ఫాంలను క్రమం తప్పకుండా ఉపయోగించి విద్యార్థులు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా తయారవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న డా. ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రస్తుతం భారతదేశంలో ఏఐ నైపుణ్యాల్లో భారీ లోటు ఉందని పేర్కొన్నారు. స్వంత ఏఐ మోడల్స్,డేటాసెట్ల అభివృద్ధి దిశగా దేశం ముందుకు సాగుతున్నప్పటికీ,వాటిని సమర్థవంతంగా వినియోగించగల ఏఐ ఇంజినీర్ల కొరత ఎక్కువగా ఉందని తెలిపారు. అలాగే ఏఐ అభివృద్ధికి భారీగా విద్యుత్ అవసరం మరియు స్థిరమైన ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు కీలకమని చెప్పారు. ఏఐ డెమోక్రటైజేషన్ అంటే దాని ప్రయోజనాలు సమాజంలోని "చివరి వ్యక్తి" వరకు చేరాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఫిబ్రవరి 2026లో న్యూఢిల్లీ లో జరుగుతున్న ఇండియా--ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 గురించి ప్రస్తావిస్తూ, గ్లోబల్ సౌత్లో నిర్వహిస్తున్న తొలి అంతర్జాతీయ ఏఐ సదస్సు ఇదేనని తెలిపారు. ఎ ఐ ఫర్ అల్ " అనే ప్రధాన థీమ్తో, "ఏఐను మరింత శక్తివంతంగా ఎలా చేయాలి?" అన్న దానికన్నా "ఏఐను అందరికీ ఎలా చేరువ చేయాలి. అన్న దిశగా ప్రపంచ చర్చను మలుపు తిప్పుతున్నదని వివరించారు. కార్యక్రమం చివరలో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని,ఏఐ భవిష్యత్తు జాతీయ అభివృద్ధిలో దాని పాత్రపై విలువైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ హెడ్ డా యమ్. మురళీ మోహన్,పి. అశ్విని, వివిధ విభాగాల హెచ్. ఓడీలు, టి.పి.ఐ. యస్. సవిత తదితరులు పాల్గొన్నారు.

# కుర్చీ గుర్తుపై ఓటు వేయండి.. మంగతాయారును గెలిపించండి..

– 2వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థిగా మంగతాయారు



**సత్తుపల్లి ఫిబ్రవరి07(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాధురి మధు సతీమణి మానుకోట మంగతాయారు స్వతంత్ర అభ్యర్థిగా జోరుగా ప్రచార సాగిస్తున్నారు. శనివారం కుర్చీ గుర్తు,జెండాలను పట్టుకొని వార్డుల్లో ప్రతి ఒక్కరికి దగ్గరకు వచ్చి, కుర్చీ గుర్తుకు ఓటు వేయాలని ప్రజాసేవలో ముందు ఉంటానని, ప్రజలకు చేయూతగా, అభివృద్ధి దిశలో,వార్డును ముందంజలో ఉంచి సమస్య లేని రెండవ వార్డుగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ మీతో ఉంటూ, మీ సేవ చేసుకునే భాగ్యం కల్పించినందుకు మీరందరూ కుర్చీ గుర్తుపై ఫిబ్రవరి 11వ తారీకు జరిగే ఎలక్షన్లో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, ప్రతి ఒక్కరికి విన్నవించారు. తొలిసారి రాజకీయ సేవ చేసేందుకు అవకాశం లభించిందని,మీ అందరూ, ఆదరించి, అభిమానించి గెలిపిస్తే సేవ చేస్తానని ఆకాంక్షించారు. అందరికీ సుపరచిత కుటుంబం మాది,గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఉన్నామని,అనేక ఆలయాలకు చైర్మన్ గా పదవి బాధ్యతలు చేసినారని, రెండో వార్డు ప్రజలందరూ ఒకసారి ఆలోచించి, అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని సూచించారు.



# అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి: ఎమ్మెల్యే రాగమయి

– కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నిరుపేదల అభివృద్ధి







**సత్తుపల్లి ఫిబ్రవరి06(ప్రజా జ్యోతి)** స్థానిక మున్సిపల్ ఎలక్షన్లో రోజురోజుకీ సమయం దగ్గర పడుతుండటంతో,శనివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పట్టణంలో అనేక వార్డులలో ప్రచారం చేశారు. వార్డులో కలియ తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ,పర్యటన సాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని, ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభివృద్ధి కోసం చూసుకునే పని ఉండదని కార్యకర్తలతోటి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీకి తప్ప వేరే పార్టీకి ఓటు వేస్తే ఉపయోగ కూడా ఉండదని, అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని వివరించారు. కాంగ్రెస్ ఏర్పడిన తక్కువ కాలంలోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత కాంగ్రెస్కే దక్కిందని తెలిపారు. 16,18,19,21 వార్డులలో అభ్యర్థులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, దూదిపాళ్ళ రాంబాబు, పరసా మానస, కర్నాటి విజయ్ కుమారి, మందపాటి ప్రభాకర్ రెడ్డి అభ్యర్థులతో ప్రచారం చేశారు. ఆయా బజార్లో తిరుగుతూ అందరిని పలకరిస్తూ మన గుర్తు హస్తం దానిపైన ఓటు వేయాలని ఫ్లగ్ కార్డ్ లు చూపించుకుంటూ,ప్రచారం సాగించారు. ఈనెల 11 న జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ కాంగ్రెస్ పార్టీకే రావాలని తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి ఇంటింటి ప్రచారం





**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కోర్లపాటి కిరణ్ ను గెలిపించాలని శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న తనను ఆదరించి ఈనెల 11న జరిగే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రజల మధ్యలో ఉంటూ వారి కష్టాల్లో ఉండే తనను వార్డు ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్, సతీష్ పాసి, నాయిని వెంకటేశ్వర్లు, లలిత్, శరత్, మాతంగి రమేష్, మహేందర్, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలపై పేచీ లేదు

మొదటిపేజీ తరువాయి..

కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ప్రధానిమోదీ పాలనలో పట్టణాల అభివృద్ధికి కేంద్రం నేరుగా నిధులు మంజూరు చేస్తోందన్నారు ఫడ్నవీస్. స్మార్ట్, అమృత్ పథకాలతో పట్టణాలను అభివృద్ధి చేస్తోందన్నారు.పట్టణాల్లో రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి ప్రధాని అధికంగా నిధులు ఇస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు మహారాష్ట్ర సీఎం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉంది.. ఇప్పుడు అప్పుల పాలయ్యింది.. బీఆర్ ఎస్ ,కాంగ్రెస్ లు తెలంగాణను అప్పుల పాలు చేశాయన్నారు. పైసా లేకుండా రాష్ట్రాన్నిఎలా అభివృద్ధి చేస్తారంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేసి అవినీతిపాలనతో అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. ఎన్నో కలలతో ఏర్పాటైన తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు


మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.

## ప్రమాదంపై అనుమానాలున్నాయి

మొదటిపేజీ తరువాయి..

కాగా, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం ల్యాబ్ కాలిపోతుంది.. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్‌లోని మొదటి అంతస్తులో ఉ




న్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ÷రిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత ఆస్తి నష్టంపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.

# టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ - 2843 యూనియన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమం

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత.. మొక్కలు నాటిన టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 ప్రెస్ క్లబ్ బృందం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యత అని, వనజీవి రామయ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని



టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ - 2843 యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని అర్బన్ పార్క్ (వేలుగుమట్ల)లో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్2843 ప్రెస్ క్లబ్ అధ్యక్షతన ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథుల రాక - వన ప్రేమికుల సందడి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫారెస్ట్ అధికారులు సిబ్బంది.యూనియన్ బాధ్యులు సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అరవపల్లి నాగేష్ ముఖ్య ఆహ్వానం పలికారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరం మొక్కలని కొనియాడారు.ప్రాణవాయువు మొక్కలు కేవలం ఆక్సిజన్ ఇవ్వడమే కాకుండా, భూతాపాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షిస్తాయని తెలిపారు. వర్షాలు అడవులు,చెట్లు సమృద్ధిగా ఉంటేనే సరైన సమయంలో వర్షాలు కురుస్తాయని, తద్వారా వ్యవసాయం బాగుంటుందని గుర్తుచేశారు.వనజీవి స్ఫూర్తి: పద్మశ్రీ అవార్డు గ్రహీత, కోటి మొక్కల ప్రదాత వనజీవి రామయ్య గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టానని ఆయన వివరించారు.ప్రభుత్వానికి విన్నపం: మున్సిపల్ అధికారులు భవన నిర్మాణాలకు ప్లానింగ్ ఇచ్చే సమయంలో,కనీసం ఒకటి లేదా రెండు గజాల స్థలాన్ని మొక్కల కోసం కేటాయించాలనే నిబంధన పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమన్నారు. ఎన్నో ఏళ్లుగా నడుస్తున్న పెద్ద పెద్ద యూనియన్ నాయకులు కూడా చేయని ఆలోచనను శ్రీనివాస్ చేసి చూపించారని, సామాజిక బాధ్యత గల విలేకరిగా ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.ప్రాముఖ్యతను వివరించిన ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ,వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చే క్రమంలో ఇంజనీర్లు, ప్లానర్లు ప్లాట్లు చేసేటప్పుడు చెట్లను నరికివేయడం రోడ్డు విస్తరణ పనులు చేసినప్పుడు కూడా చెట్లను తొలగించడం బాధాకరమని, ఆ స్థానంలో తిరిగి మొక్కలు నాటేలా ప్లానింగ్ ఉండాలని సూచించారు.ప్రతి మనిషి తమ ఇంట్లో జరిగే పుట్టినరోజులు, పెళ్లిళ్లు వంటి శుభకార్యాల సందర్భంగా ఒక మొక్క నాటే సంప్రదాయాన్ని మొదలుపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని



జయప్రదం చేసిన జిల్లా నాయకులకు, తోటి విలేకరులకు, సహకరించిన అధికారులకు అంతోటి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొని, తాము నాటిన మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో వివాహ దినోత్సవ సందర్భంగా యూనియన్ నాయకులు విలేకరులు కమిటీ సభ్యుల మధ్య కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజే హెచ్ 2843 జిల్లా కోశాధికారి ఆరోపణ నగేష్ ఖమ్మం జిల్లా మీడియా ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్ టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు వెలుగోటి వెంకట్ నగర అధ్యక్షులు గంటల కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు రాకేష్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి మల్లెల శిల్ప, పట్టణ సహాయ కార్యదర్శి చెన్నం శెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ పోయెలబోయిన శ్రీను, కొండ శ్రీనివాస్, షేక్ మీరా, సునీత, తేళ్ల శ్రీనివాసరావు, పాగ యోనా తదితరులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సైబర్ నేరాలపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి..

ఈ అరెస్టుల్లో అత్యధికంగా 7 అరెస్టులు ట్రేడింగ్ మోసాలకు సంబంధించినవని తెలిపారు. మొత్తం కేసుల్లో ట్రేడింగ్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, పార్ట్‌టైం జాబ్ ఫ్రాడ్, మ్యాట్రిమోనీ ఫ్రాడ్ వంటి వివిధ రకాల సైబర్ నేరాలు ఉన్నట్లు వెల్లడించారు. అదే సమయంలో బాధితులకు ఊరట కలిగించే విధంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్ 58 కేసుల్లో 406 రిఫండ్ ఆర్డర్లను సాధించిందని డీసీపీ తెలిపారు. వీటి ద్వారా మొత్తం రూ. 1,04,17,082/- రూపాయలను బాధితులకు తిరిగి చెల్లించనున్నట్లు చెప్పారు. ఇది సైబర్ నేరాలపై కఠిన చర్యలతో పాటు బాధితుల ఆర్థిక పరిరక్షణకు పోలీస్ శాఖ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో కీలకంగా వెలుగులోకి వచ్చిన కేసుల్లో ఒకటిగా రూ22.80 లక్షల జాబ్ ఫ్రాడ్ కేసు ఉందని డీసీపీ వివరించారు. ఈ కేసులో నిందితులు ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి బాధితుడి నుంచి రూ 20,80,007/- తీసుకున్నారని తెలిపారు. నిందితుడు జాబ్ పోర్టల్ ఉద్యోగిలాగా నటిస్తూ దరఖాస్తు, ఇంటర్వ్యూ, ప్రాసెసింగ్ ఛార్జీల పేరుతో డబ్బు వసూలు చేశారని, డబ్బు తీసుకున్న తర్వాత అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వకుండా, రీఫండ్ కూడా చేయకుండా పూర్తిగా స్పందించడం మానేశారని వివరించారు. ఈ కేసులో ప్రధాన నిర్వాహకుడైన పురుషోత్తం శర్మతో పాటు, కమిషన్ ఆధారంగా సిమ్ కార్డులు మరియు బ్యాంకు ఖాతాలు సరఫరా చేసిన కుల్దీప్ కుమార్ సునీల్ అనే ఇద్దరు ఢిల్లీకి చెందిన నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నిందితులు మోసపోయిన మొత్తాన్ని అనేక బ్యాంకు ఖాతాల కు మళ్లించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ప్రజలు ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో సోషల్ మీడియా లేదా జాబ్ పోర్టల్స్ ద్వారా వచ్చే ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీపీ టి. సాయి మనోహర్ సూచించారు. ఉద్యోగ దరఖాస్తులు, ఇంటర్వ్యూలు లేదా అపాయింట్‌మెంట్‌ల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బు చెల్లించవద్దని, నిజమైన కంపెనీలు ముందస్తుగా రుసుములు వసూలు చేయవని గుర్తుంచుకోవాలని తెలిపారు. వ్యక్తిగత వివరాలు లేదా చెల్లింపులు చేసే ముందు అధికారిక వెబ్‌సైట్లు లేదా సంబంధిత హెచ్‌ఆర్ విభాగాల ద్వారా ధృవీకరణ చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని డీసీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సిద్దిపేటలో సంచరిస్తున్న పెద్దపులి

మొదటిపేజీ తరువాయి..

ఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు.. పులి పాదముద్రలను పరిశీలించారు. పులి పాదముద్రల ఆధారంగా యాదాద్రి జిల్లా నుంచి సిద్దిపేటలోకి ప్రవేశించినట్లు అటవీ అధికారులు గుర్తించారు. దూళ్మిట్ట, మద్దూర్ మండలాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, సాయంత్రం వేళ బయటకు రావొద్దని హెచ్చరించారు. ప్రస్తుతం పాదముద్రల ఆధారంగా పులి జాడ కోసం అధికారులు అన్వేషిస్తున్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

మొదటిపేజీ తరువాయి..

ప్రచారంలో భాగంగా శనివారం జగిత్యాల జిల్లాలో మంత్రి ఉత్తమ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 12 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు నామమాత్రపు నిధులే వచ్చాయని అన్నారు. 2014 రాష్ట్ర విభజన హామీల నిధులు ఇప్పటివరకు రాలేదని.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తోందన్ని ÷ర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజల్లో సానుకూల వాతావరణం ఉందన్నారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, ఫ్రీ బస్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయని అన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేయడానికి మునుముందు వేల కోట్లతో ప్రతిపాదనలు చేయబోతున్నామని తెలిపారు. రాను రాను తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల్లో నివసించడానికి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలను అభివృద్ధి చేయడానికి బ్జడెట్?లో వేలకోట్లతో ప్రతిపాదనలు పెట్టి రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని చెప్పారు.


# మలేసియాలో త్వరలో కాన్సులేట్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఓ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్‌ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు



విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందిరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967